ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 01ST OCTOBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 196 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం, అక్టోబర్ 01, 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :196 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఉద్యోగుల సేవలే ప్రభుత్వ బలం: సీఎం

- కరీంనగర్‌లో సమీకృత కార్యాలయాల ప్రారంభం
- ప్రజలకు నమ్మకం కలిగించే కార్యాలయాలు
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- అభివృద్ధికి కేంద్రరాష్ట్ర సమన్వయం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



02

# సిరిసిల్ల గడ్డపై రేవంత్ ధ్వజం



02లో

- గులాబీ కోటలో కాంగ్రెస్ హోరు
- బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు
- చేనేత, వలస కార్మికుల సమస్యల ప్రస్తావన
- దళితులు, బీసీల అంశాలపై వ్యాఖ్యలు
- సిరిసిల్ల అభివృద్ధికి ప్రత్యేక హామీలు
- రాబోయే ఎన్నికలకు శ్రేణులకు దిశానిర్దేశం

## హైదరాబాద్‌లో డోర్‌డ్యాష్

# ప్రతిభా కేంద్రం ప్రారంభం

- నగరంలో 3 వేలకుపైగా ఉద్యోగాల లక్ష్యం
- ప్రపంచ స్థాయి డిజిటల్ వాణిజ్య రంగానికి ఊతం
- హైదరాబాద్‌ను అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో అడుగు - మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

ప్రపంచ ప్రముఖ డిజిటల్ వాణిజ్య సంస్థలలో ఒకటైన డోర్‌డ్యాష్ భారతదేశంలోని తన తొలి ప్రతిభా కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. నగరంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ వాణిజ్య వ్యవస్థకు ఈ కేంద్రం మరింత బలం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. డోర్‌డ్యాష్ ప్రస్తుతం ప్రపంచంలోని 40కు పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందింది. అమెరికాలో ఈ రంగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్న సంస్థకు అక్కడ 65 శాతానికి పైగా మార్కెట్ వాటా ఉన్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. 2025లో వంద బిలియన్ డాలర్లకు పైగా వ్యాపార లావాదేవీల విలువను నమోదు చేసిన సంస్థగా డోర్‌డ్యాష్ ఎదిగిందని తెలిపారు.





మిగతా 2 లో

## గగనతలంలో పైలట్ల

# ఘర్షణ కలకలం

- అత్యవసర సంకేతాలతో అప్రమత్తమైన భద్రతా వ్యవస్థ
- విమానాన్ని సౌదీ అరేబియాలో దింపిన అధికారులు
- ఘటనపై సమగ్ర దర్యాప్తు ప్రారంభం

**దుబాయ్, సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఓ ప్రయాణికుల విమానంలో చోటుచేసుకున్న అనూహ్య ఘటన అంతర్జాతీయ స్థాయిలో కలకలం రేపింది. ఫ్లై దుబాయ్‌కు చెందిన ఎఫ్‌జెడ్ 1073 విమానం ప్రయాణ మధ్యలో అత్యవసర సంకేతాలు పంపడంతో పాటు అకస్మాత్తుగా ఎత్తు తగ్గించడంతో భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. మొదట సాధారణ అత్యవసర పరిస్థితిని సూచించే సంకేతం పంపిన విమానం, అనంతరం అక్రమ జోక్యం లేదా హైజాక్ అనుమానాన్ని సూచించే మరో సంకేతాన్ని కూడా పంపింది. దీంతో పరిస్థితిపై తీవ్ర ఆందోళన నెలకొంది.

# గేమింగ్ రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదిక

- ప్రపంచ స్థాయి సంస్థల ఆకర్షణకు ప్రత్యేక చర్యలు
- డిసెంబరులో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ
- యువతకు కొత్త అవకాశాల కల్పనపై దృష్టి

**హైదరాబాద్, సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్)**



గేమింగ్, దృశ్య ప్రభావాలు, యానిమేషన్ రంగాల్లో హైదరాబాద్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రంగాల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్, గేమింగ్, దృశ్య ప్రభావాలు, సృజనాత్మక వినోద రంగాలకు చెందిన సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించి వారి కార్యకలాపాల విస్తరణకు అనుకూల వాతావరణం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు సాంకేతిక రంగ అభివృద్ధికి ఈ చర్యలు దోహదపడతాయని అన్నారు.

## అరేబియా సముద్రంలో

# భారీ మాదకద్రవ్యాల పట్టివేత

- రూ.3 వేల కోట్లకుపైగా విలువైన అక్రమ సరుకు స్వాధీనం
- ఐదుగురు పాకిస్థాన్ పౌరుల అరెస్టు
- తీర రక్షక దళం, ఉగ్రవాద నిరోధక దళం సంయుక్త చర్య

02లో



# అనారోగ్యంతో టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరి పెద్ద అప్పయ్య మృతి

భౌతిక గాయంకు టీడీపీ జెండా కప్పి నివాళులర్పించిన...

మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు

పార్టీ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: ధూపాటి భద్ర రాజు

ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

ముద్దునూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తాళ్లూరి పెద్ద అప్పయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతికకాయాన్ని టీడీపీ మండల నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ పార్టీ జెండాను ఆయన భౌతికకాయంపై కప్పి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ధూపాటి భద్ర రాజు మాట్లాడుతూ.. "తాళ్లూరి పెద్ద అప్పయ్య టీడీపీ కోసం ఎంతోకాలంగా అంకితభావంతో పనిచేశారు. అని పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచారు అని ఆయన మృతి టీడీపీకి, ముద్దునూరు గ్రామానికి తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు రావూరి రవి ప్రసాద్, తాళ్లూరి రాము, సైధులు, ఇనపనూరి నాగేశ్వరరావు, అంబేద్కర్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొని తాళ్లూరి పెద్ద అప్పయ్యకు నివాళులర్పించారు.



# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు..ఎస్ కె . సర్దార్, ఎస్సై త్రీ ఖమ్మం.డి. హైమావతి, సీపర్ (పోలీస్ హెడ్ క్వాటర్స్ ) జి. సైదులు (హోంగార్డ్ ) కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్,ఆర్ ఐ లు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు సిసి 21ఈ. వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి. రమేష్, వి. అప్పారావు, కె.వి.ఆర్ కే రెడ్డి తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు



# ప్రచురణార్థం: రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఫ్యూచర్ జెన్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం /తల్లాడ టౌన్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

తల్లాడ: మంగాపురం కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ లో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఎంపికల పోటీలు అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు నిర్వహించారు. ఈ పోటీలలో తల్లాడ ఫ్యూచర్ జెన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరచి అండర్ 14 బాలుర విభాగం నుండి సుమిత్ జాట్ 67 కెజీ అండర్ 17 విభాగం నుండి జి. మహేంద్ర కుమార్ 80 కెజి ఎస్. నాగ ఉదయ్ జస్వంత్ 46ఎస్త్ర రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులను,పి ఈ టి జవ్వాజి.దిలీప్ కుమార్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి వీరంకి సబిత అభినందించి, రాష్ట్రస్థాయిలో కూడా రాణించి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయ దుస్తుల్లో సందడి చేస్తూ బతుకమ్మ పాటలు పాడారు. విద్యార్థినులు ఉత్సాహంగా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ తెలంగాణ జానపద సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ టి .శారద మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమయ్యే సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్లలకు ఉద్యోగ భద్రత , కనీస వేతనం ఇవ్వాలి..

తెలంగాణ రాష్ట్ర ఎస్ పి ఎస్ మెడికల్ & హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ డిమాండ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ఎస్ పి ఎస్ మెడికల్ & హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు & ప్రధాన కార్యదర్శి కొర్రి సైదయ్య & చిన్న బొస్క నరేష్ ల సారథంలో ఖమ్మం తిరుమలపాలెం లో ప్రస్తుతం 50 పడకలు ఉన్నటువంటి శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ సూపర్వైజర్లను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అక్కడ జీతాలు మరియు విధి నిర్వహణ లోపాలను ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిశ జగదీష్ అడిగి తెలుసుకుని వారికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ పి ఎస్ మెడికల్ & హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎస్ మెడికల్ & హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతకి అనిల్ కుమార్ , ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కోటమర్తి వెంకన్న , అనగానే ఉదయ్ కుమార్ , బోనాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .



మొదటిపేజీ తరువాయి

# అరేబియా సముద్రంలో భారీ మాదకద్రవ్యాల పట్టివేత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

అరేబియా సముద్రంలో భారీ మాదకద్రవ్యాల అక్రమ రవాణా యత్నాన్ని భారత తీర రక్షక దళం, గుజరాత్ ఉగ్రవాద నిరోధక దళం సంయుక్తంగా భగ్నం చేశాయి. లక్షద్వీప్‌కు పశ్చిమ దిశలో సెప్టెంబర్ 25న నిర్వహించిన ప్రత్యేక చర్యల్లో రూ.3 వేల కోట్లకుపైగా విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ చర్యలో సుమారు 526 కిలోల అధిక నాణ్యత కలిగిన మాదకద్రవ్యాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇందులో హెరాయిన్, మెథాంఫెటమైన్ వంటి నిషేధిత పదార్థాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. సముద్ర మార్గం ద్వారా వీటిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన పడవను అదుపులోకి తీసుకున్న అధికారులు అందులో ప్రయాణిస్తున్న ఐదుగురు పాకిస్థాన్ పౌరులను అరెస్టు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మాదకద్రవ్యాల మూలాలు, గమ్యస్థానాలపై దర్యాప్తు కొనసాగుతోంది. భారత జలాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు భద్రతా సంస్థలు నిరంతరం నిఘా పెంచుతున్నాయని అధికారులు తెలిపారు. సముద్ర భద్రతతో పాటు దేశ భద్రతకు ముప్పుగా మారే ఇలాంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ విజయవంతమైన చర్యతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా ముఠాలకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. దేశ భద్రత, సముద్ర సరిహద్దుల రక్షణలో భాగంగా ఇలాంటి ప్రత్యేక చర్యలు మరింత విస్తృతంగా కొనసాగనున్నట్లు వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# గగనతలంలో పైలట్ల ఘర్షణ కలకలం

బోయింగ్ 737 మ్యాక్స్ 8 రకానికి చెందిన ఈ విమానం దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియన్ విమానాశ్రయానికి వెళ్తోంది. విమానం సుమారు 34 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న సమయంలో ఒక్కసారిగా భారీగా ఎత్తు తగ్గించినట్లు విమాన గమనికల వివరాలు సూచించాయి. ఈ పరిణామంతో విమానంలో సాంకేతిక లోపమా, భద్రతా ముప్పా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. విమానం నుంచి హైజాక్ హెచ్చరిక సంకేతం అందడంతో ఇజ్రాయెల్ భద్రతా వ్యవస్థ వెంటనే స్పందించింది. జాగ్రత్త చర్యగా యుద్ధ విమానాలను గగనతలంలోకి పంపినట్లు సమాచారం. అయితే అనంతరం జరిగిన పరిశీలనలో హైజాక్ ఘటన జరగలేదని ఇజ్రాయెల్ అధికారులు స్పష్టం చేశారు. విమానం సౌదీ అరేబియాలోని టబుక్ విమానాశ్రయంలో సురక్షితంగా దిగిన తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం విమానంలోని ఇద్దరు పైలట్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని అది భౌతిక ఘర్షణకు దారితీసినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. కొంతమంది ప్రయాణికులు అరుపులు, గందరగోళం వినిపించాయని తెలిపినట్లు విదేశీ మాధ్యమాలు పేర్కొన్నాయి. ఒక పైలట్‌పై దాడి జరిగినట్లు కూడా కొన్ని కథనాలు వెల్లడించాయి. అయితే ఈ అంశాలపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు.

మొదటిపేజీ తరువాయి

# సిరిసిల్ల గడ్డపై రేవంత్ ధ్వజం

సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లలో పర్యటించిన రేవంత్ రెడ్డి భారీ పాదయాత్ర అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంబేద్కర్ కూడలి నుంచి సభా వేదిక వరకు వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చేనేత కార్మికులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన ఆయన, అనంతరం జరిగిన సభలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు లక్ష్యంగా పదునైన వ్యాఖ్యలు చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికులు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ గత పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ఆరోపించారు. ఎన్నోసార్లు కేటీఆర్‌ను గెలిపించినప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఎందుకు ఆగలేదని, గల్ఫ్ వలసలు ఎందుకు తగ్గలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలు ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారని, కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ ఆశలు నెరవేరలేదని సీఎం విమర్శించారు. కరీంనగర్, పాలమూరు ప్రాంతాల ప్రజలతో కేసీఆర్ వ్యవహరించిన తీరుపై విమర్శలు చేస్తూ, ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. చేనేత కార్మికులు, రైతులు, గీత కార్మికులు, వలస కార్మికుల సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ప్రతి ఇంటికి ఉద్యోగం వంటి హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు. కేటీఆర్ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లోకి రాకముందు ఉన్న పరిస్థితులు, ప్రస్తుతం ఉన్న ఆస్తుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులపై కూడా వివరాలు వెల్లడించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఫామ్ హౌస్‌లు, వ్యాపార సంస్థలు, పెట్టుబడులపై ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు రాకపోయినా కొందరి జీవితాలు అనూహ్యంగా మారాయని వ్యాఖ్యానించారు. దళితులు, బీసీలు, మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. దళిత స్పీకర్‌ను నియమించడం, ఉద్యమకారులకు పదవులు ఇవ్వడం, మహిళలకు అవకాశాలు కల్పించడం తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. దళితుల పట్ల వివక్షను సహించబోమని స్పష్టం చేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. చేనేత రంగానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం భారీ నిధులు ఖర్చు చేశామని, బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించామని చెప్పారు. వేములవాడ అభివృద్ధి, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తున్నామని వివరించారు. సిరిసిల్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం తమ బాధ్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరుతూ, సిరిసిల్ల నుంచి గెలిచే అభ్యర్థికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. తెలంగాణను అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

మొదటిపేజీ తరువాయి

# ఉద్యోగుల సేవలే ప్రభుత్వ బలం: సీఎం

కరీంనగర్, సెప్టెంబర్ 30 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): ప్రభుత్వంలో పూర్తికాలపు ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో కలిపి పనిచేస్తున్న 10.5 లక్షల మంది ఉద్యోగులే రాష్ట్రంలోని కోట్లాది ప్రజలకు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన, ఉద్యోగుల అంకితభావం వల్లే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతాయని పేర్కొన్నారు. కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగించే కేంద్రాలుగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. సమస్యలతో కార్యాలయాలకు వచ్చే పేదలను కుటుంబ సభ్యుల్లా భావించి సేవలందించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు, అనుమతులు ప్రజలకు చేరడంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మంచి పేరు వచ్చినా, విమర్శలు వచ్చినా ప్రభుత్వ పనితీరుకు ఉద్యోగుల సేవలే ప్రధాన ఆధారమని చెప్పారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లించడం, పదోన్నతులు, బదిలీలు, పదవీ విరమణ ప్రయోజనాలు, వేతన సవరణలు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని కూడా పరిష్కరిస్తూ ముందుకు సాగుతామని భరోసా ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో రూ.944 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. పట్టణాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.840 కోట్ల నిధులు సాధించామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం అందిస్తున్న సహకారాన్ని స్వాగతిస్తున్నామని, ప్రజల ప్రయోజనాల విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కరీంనగర్‌హైదరాబాద్ మార్గంలో కంటోన్మెంట్ ప్రాంతం ప్రధాన అడ్డంకిగా మారిందని పేర్కొన్న ముఖ్యమంత్రి, ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి దాదాపు 170 ఎకరాల భూమిని రాష్ట్రానికి అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతంలో రూ.5 వేల కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని, బేగంపేట విమానాశ్రయం రన్‌వే కింద రహదారి నిర్మాణానికి కూడా అనుమతులు పొందినట్లు వెల్లడించారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై మరోసారి జిల్లాను సందర్శించి సమగ్ర సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ

## అన్నదానంతో ఆప్యాయత పంచిన సతీష్

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 30: అక్షరం న్యూస్**

మహనీయుల స్ఫూర్తితో యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలని ఆర్టీఐ కార్యకర్త, పాత్రికేయుడు మిడిసినమెట్ల సతీష్ అన్నారు.కోదాడలోని శనిగల రాధాకృష్ణ అమ్మానాన్నల అనాథాశ్రమంలో ఆదివారం మిడిసినమెట్ల సతీష్ తన సోదరుడు వేణుతో కలిసి అనాథ పిల్లలు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. యువత "మానవసేవే మాధవసేవ" అనే భావనతో తమవంతు సహకారం అందించాలని కోరారు. పుట్టినరోజులు, ఇతర వేడుకలను అనాథాశ్రమాల్లో నిర్వహించడం ద్వారా నిరుపేదలకు సహాయం చేసినవారమవుతామని అన్నారు. యువత చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాలు, నేరాల వైపు వెళ్లకుండా సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.అనాథాశ్రమాల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించి, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మిడిసినమెట్ల సతీష్, ఆయన సోదరుడు వేణుకు ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# కరెంట్ కోతలపై గర్జించిన బీజేపీ

- రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వాలి

రైతులకు కరెంట్ కష్టాలు.. విద్యుత్ కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా

రైతులకు నిరంతర విద్యుత్ అందించాలి..

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 30: అక్షరం న్యూస్**

రైతులకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొనతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలు కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా త్రీఫేజ్ విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు స్పందించిన విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్ కార్యాలయం వద్దకు వచ్చి బీజేపీ నాయకులతో మాట్లాడారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలపై వివరాలు తెలుసుకుని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్ల నరేందర్‌రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఆకుల జాతయ్యగౌడ్, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ, జూలూరి అశోక్, నందిపాటి హిందూజా, ఉరిమల్ల రామూర్తి, సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షుడు నర్రి నాయక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాటికొండ పరమేష్‌రెడ్డి, కాలం నాగయ్య, కాంపెల్లి నారాయణరెడ్డి, కాలం శైలజ, మల్గిరెడ్డి రఘు, దేవిరెడ్డి, నాగిరెడ్డి, బుస్సా విమల తదితరులు పాల్గొన్నారు....



# ఎమ్మెల్సీ బరిలో సామ, సర్వోత్తమ్.. సీఎంతో భేటీ

**సూర్యాపేట/హైదరాబాద్, సెప్టెంబర్ 30: అక్షరం న్యూస్**

పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎంపికైన సామ రామ్మోహన్‌రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిలు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. తమను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఇరువురు అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పట్టభద్రులను కలుస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వారికి సూచించినట్లు సమాచారం. సామ రామ్మోహన్‌రెడ్డి మహబూబ్‌నగర్‌రంగారెడ్డిహైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి, రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎంపికయ్యారు.



# నగరంలో విస్తృతంగా పర్యటించిన మేయర్ మహంకాళి స్వామి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి బుధవారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. బుధవారం కళ్యాణ్ నగర్ నుండి అడ్డగుంట పల్లి వెళ్ళే రోడ్డును ట్రాన్స్ కో అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో వాణిజ్య ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు చేసినప్పటికీ రోడ్డుకు అడ్డుగా ఉన్న పాత విధ్యుత్ స్తంభాలను తొలగించని కారణంగా ఇరుకుగా కనిపిస్తున్నదని అన్నారు. కొత్త స్తంభాలు పాతి సిద్దంగా ఉన్న నేపధ్యంలో పాత స్తంభాలపై ఉన్న విధ్యుత్ కనెక్షన్లను వాటిపైకి తరలించి ఖాళీ స్తంభాలను తొలగిస్తే రోడ్డు మరింత విశాలమై రవాణాకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. రహదారికి అడ్డుగా ఉన్న విధ్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ట్రాన్స్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే సోమవారం నాటికి పాత స్తంభాలను తొలగించే పనులను పూర్తి చేస్తామని ట్రాన్స్ కో ఎ డి ఇ గుండు శ్రీనివాస్ , ఎ ఇ జమీల్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు గట్ల రమేష్ , ధూళికట్ట సతీష్ , చిదురాల నాగ రాజు , ముస్తఫా తదితరులు ఉన్నారు.కాగా అంతకు ముందు ఆయన 50 వ డివిజన్ గాంధీ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ధూళికట్ట సతీష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సంస్థ రూ 12.50 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనభయ్ శాతం సింగరేణి కార్మికులు నివసిస్తున్న ఈ ప్రాంతంలో కనీస వసతుల కల్పన సింగరేణి భాధ్యతని అన్నారు. ఈ ప్రాంతంలో యు జి డి నిర్మాణం అత్యంత ఆవశ్యకమని అన్నారు. పనులను పర్యవేక్షిస్తూ అత్యంత నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి డిప్యూటీ ఎస్ ఇ రాజు , సూపర్ వైజర్ అశోక్ కుమార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి , నాయకులు కందుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.ఆ తరువాత రామగుండం మండల తహశీల్దార్ రవీందర్ తో కలిసి 46 వ డివిజన్ సంజయ్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతిపాదించిన ఖాళీ స్థలాన్ని సందర్శించారు . ఈ ఖాళీ స్థలంలో ఇప్పటికే ట్రాన్స్ జెండర్ లకు ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని మిగిలిన స్థలాన్ని కూడా సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్లాటిశీగ్ చేసి ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. అనంతరం 47 వ డివిజన్ సాధనా నగర్ లో కార్పొరేటర్ దాసరి సాంబమూర్తితో కలిసి నిర్మాణం లో ఉన్న యు జి డి , సి సి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి స్వరూప్ , ఎ ఇ.మీర్






లకు పలు సూచనలు చేశారు .ప్రభుత్వ పాటశాలలు , కళాశాలల్లో చదువుతున్న విధ్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆశయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం అక్టోబర్ 1 నుండి ప్రారంభించడానికి రామగుండం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరుగుతున్న ఏర్పాట్లను ఎం ఇ ఓ మల్లేశం తో కలిసి సమీక్షించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ దారంగుల కుమార్ , నాయకులు అయోధ్యా సింగ్ , సలీం తదితరులతో పాటు పాటశాల , కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటన

## సర్పంచుల ముందస్తు అరెస్టులపై నిరసన

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ 30(అక్షరం న్యూస్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో వివిధ గ్రామాల సర్పంచులను తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టు చేయడాన్నిముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం తీవ్రంగా ఖండించారు గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి తరపున సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసే సర్పంచులను అరెస్టు చేయడం బాధాకరమని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బదనకల్ సర్పంచ్ చిగురు నరేష్ అన్నారు.సర్పంచులుగా ఎన్నికై తొమ్మిది నెలలు గడుస్తున్నా గ్రామపంచాయతీలకు రావాల్సిన స్టేట్ ఫండ్స్ ఇంకా అందలేదని ఆయన పేర్కొన్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామపంచాయతీలకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పినప్పటికీ నిధులు అందక అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తారనే ఆశతో సర్పంచులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా గ్రామాల ప్రథమ పౌరులైన సర్పంచులకు సీఎంను కలిసి తమ సమస్యలను సామరస్యపూర్వకంగా వివరించే అవకాశం కల్పించి ఉంటే బాగుండేదని తెలిపారు



# వరికే పరిమితం కాకండి

## ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం

**సూర్యాపేట/గరిడేపల్లి/గడ్డిపల్లి, సెప్టెంబర్ 30: అక్షరం న్యూస్:**

వరికీ ప్రత్యామ్నాయ పంటల సాగుతో పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని కేవీకేగడ్డిపల్లి శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ, హుజూర్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో పాలకవీడు మండలంలోని రైతులకు కేవీకేగడ్డిపల్లిలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై శిక్షణ నిర్వహించారు.కేవీకే శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ మాట్లాడుతూ వరికి బదులుగా పప్పు దినుసులు, నూనెగింజలు, కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేయడం ద్వారా పంటల వైవిధ్యంతో పాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. విత్తన ఎంపిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు.శాస్త్రవేత్త డి. ఆదర్శ్ మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణ, పంటల యాజమాన్య పద్ధతులతో పాటు పశుపోషణను సమన్వయం చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, రైతు పథకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఏడీఏ ఆర్. రవి, శాస్త్రవేత్తలు సి.హెచ్. నరేష్, డి. ఆదర్శ్, డాక్టర్ పి. అక్షిత్ సాయి, ఏఈవోలు ఎం. గోపి, రియాజ్ తదితరులు, సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చిన తర్వాతే సిరిసిల్ల గడ్డపై అడుగుపెట్టాలి

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రావుల రాజిరెడ్డి డిమాండ్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -30(అక్షరం న్యూస్ )**

అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రావుల రాజిరెడ్డి ఆరోపించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రు 2,500 ఆర్థిక సాయం, పెన్షన్‌ను రు 2,000 నుంచి 4,000కు పెంచడం, మహిళలకు స్కూటీలు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ హామీల అమలును కోరుతూ ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు తమను అర్ధరాత్రి అరెస్టు చేసి ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని రాజిరెడ్డి తెలిపారు."ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతుంది. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు" అని ఆయన పేర్కొన్నారు.అరెస్ట్ ఐనా వారిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రావుల రాజిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చిట్టినేని శ్రీనివాసరావు, బీజేవైఎం ముస్తాబాద్ మండల అధ్యక్షులు జనార్ధన్ యాదవ్, బీజేవైఎం నాయకులు పెంచర్ల కళ్యాణ్ తదితరులు ఉన్నారు



# పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించిన రేవా

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఎన్‌టీపీసీ రేవా కార్యనిర్వాహక సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం జీఎం కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఎన్‌టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన కుమార్ సమంత, రౌతు రమేష్, పోగుల స్వామి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారితో తమకున్న అనుబంధాలను పంచుకుని సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రాంకిషన్, కార్యదర్శి చెప్యాల శ్రీపతిరావుతో పాటు రేవా సీనియర్ నాయకులు తిరుమల సురేందర్, దుర్గం నర్సయ్య, దేవా లాలయ్య, హర్కర వేణుగోపాల్ రెడ్డి, ఏడేల్లి వెంకటేశ్వర్లు, జూపాక కొమురయ్య, కొమ్ము గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# మాలలపై అన్యాయాల పరిష్కారానికి అక్టోబర్ 4న ఓయూలో సభ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: మాలలకు జరుగుతున్న అన్యాయాలను పరిష్కరించాలని, రోస్టర్ పాయింట్లను సవరించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో తెలంగాణ మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం గోదావరిఖనిలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్‌లో ఆవిష్కరించారు. మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాల సంఘం తెలంగాణ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ ఈ మాదాస్ రాహుల్ రావు, వైస్ చైర్మన్ పండుగ భానుతేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రామగుండం నియోజకవర్గ మాల సంఘం అధ్యక్షుడు మాలెం మధు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించి, రోస్టర్ పాయింట్ల సవరణకు సంబంధించిన అంశాలపై సభలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. మాల విద్యార్థులు, యువత, సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ మాల సంఘం ప్రధాన కార్యదర్శి దెబ్బేట కమల్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు సోగాల వెంకటి, ప్రధాన కార్యదర్శి మారి ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, సీనియర్ నాయకులు ముక్క సుదర్శన్, ట్రేడ్ యూనియన్ నాయకుడు దేవ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, సలహాదారులు బొమ్మక



వెంకటేశ్వర్లు, కడమండ శ్రీహరి, నూకల మొండి, అందుగుల లింగయ్య, నంది నరేష్, యువజన ప్రధాన కార్యదర్శి పసరగొండ రామ్, విద్యార్థి నాయకుడు బైరి మల్ల దుర్గాప్రసాద్, గూడె పురాణదీర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కాసర్ల వెంకటస్వామి, బుర్రి శ్యామ్, గుమ్మడి పెద్దలు, బాదే అంజయ్య, దాసరి కిరణ్, ఉపాధ్యక్షుడు మల్లేపల్లి నాగేష్‌తో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

# సేవలో ముందుండే వారికి ఆరోగ్య భరోసా

## - పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ

**సూర్యాపేట /నేరేడుచర్ల, సెప్టెంబర్ 30: అక్షరం న్యూస్:**

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 'సఫాయి మిత్ర సురక్ష ఏవం సమ్మాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న సఫాయి మిత్రల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొని సఫాయి మిత్రల సేవలను అభినందించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, వారి ఆరోగ్యం, భద్రతకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.





# పదవీ విరమణ సందర్భంగా ఎన్టీపీసీ ఎకో పార్కులో మొక్కలు నాటిన అధికారులు, ఉద్యోగులు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ:**

ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో బుధవారం పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, ఉద్యోగులు రౌతు రమేష్, పోగుల స్వామి పదవీ విరమణ సందర్భంగా ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని ఎకో పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, రాఖీ సమంతలు మొక్కలు నాటారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రౌతు రమేష్, పోగుల స్వామితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు. పదవీ విరమణ జ్ఞాపకంగా మొక్కలు నాటడం పట్ల ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు, ఏజీఎం హెచ్ఆర్ సాగర్ రంజాన్ సాహు కార్పొరేటర్ కొలను కవితా రెడ్డి గుర్తింపు యూనియన్ బిఎమ్ఎస్ నేతలు భాస్కర్ రెడ్డి, ఎన్ సాగర్ రాజు, ఐ ఎన్ టి సి నాయకులు కృష్ణయ్య రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల హక్కుల పరిరక్షణకు ఏకతాటిపై పోరాడాలి

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 30: అక్షరం న్యూస్**

నేరేడుచర్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులను అడ్డుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధూళిపాళ ధనుంజయ నాయుడు, నూకల సందీప్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశం, తాళ్ల సురేష్‌రెడ్డి, కత్తి శ్రీనివాసరెడ్డి, యడవల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30( అక్షరం న్యూస్)**

ఖమ్మం: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. తొలుత ఉదయం 9:10 గంటల నుంచి తల్లాడ మండలంలో రెండు కుటుంబాలను పరామర్శిస్తారు. ఆ తర్వాత ఉదయం 10:30 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ ప్రాంతంలో పునరుద్ధరించిన టీజీఎన్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనాలను మంత్రి ప్రారంభిస్తారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.



# పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదును అందజేసిన కేజీ సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు సిరిపురం కేజీ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కందిబండ బాల మురళీకృష్ణ జ్ఞాపకార్థం వారి సతీమణి శైలజరాణి వారి కుమారులు రాజేష్ రాకేష్ సహకారం తో నగదు పుష్కారాలు అందించారు. ఈరోజు పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఇంటూరి సూర్య కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గత సంవత్సరం 10వ తరగతిలో మొదటి స్థానం పొందిన ఖమ్మంపాటి ఆదిత్య అనే విద్యార్థికి 12000 వేల రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన ఖమ్మంపాటి యశ్వంత్ కు 6000 వేల రూపాయలు అదేవిధంగా తృతీయ స్థానం సాధించిన బొడ్డు సాయి అనే విద్యార్థికి 4000 రూపాయలు అందించడం జరిగినది సభ అనంతరం విద్యార్థులకు పెన్నులు బహుకరించటంతో పాటు మంచి రుచికరమైన ఆహారాన్ని ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు స్కూల్ చైర్మన్ షేక్ బి జాన్ బి సామాజిక కార్యకర్త షేక్ లతీఫ్ మరియు విద్యార్థిల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజరాణి ని అభినందించి భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు




# ఘనంగా గర్భిణీలకు సీమంతాలు

## పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్:**

ములకలపల్లి మండలం మామిళ్లగూడెం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ముగ్గురు గర్భిణీలకు అంగన్వాడీ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా సీమంత వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పూలు, పండ్లు, గాజులతో సీమంతం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్య జాగ్రత్తల గురించి ప్రత్యేకంగా వివరించారు. గర్భిణీ దశలో ఆకుకూరలు, పాలు, గుడ్లు, పండ్లు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా తల్లితో పాటు కడుపులోని బిడ్డ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శంకర్, టీచర్ అనిత, ఐసీడీఎస్ సూపర్వైజర్ లలిత, అంగన్వాడీ టీచర్లు నాగమణి, రాములమ్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రముఖ వ్యాపారి ఇంట తేనేటి విందుకు ఎంపీ ఈటల రాజేందర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ:**

ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో ప్రముఖ వ్యాపారి వేణుగోపాల్ మలాని నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన తేనేటి విందుకు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. వేణు మలాని ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి చేరుకోగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, వ్యాపార ప్రముఖులు ఆత్మీయ స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్న ఈటల రాజేందర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపార రంగానికి చెందిన పలువురు ప్రముఖులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు కందుల సంధ్యారాణి, కందుల పోశం, ప్రవీణ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం

## - మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత

**పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్.**

రానున్న బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 9, 10వ వార్డుల అనుసంధానంగా ఉన్న కుంట కట్టను జెసిబి సహాయంతో శుభ్రపరచి కట్ట పైకి వెళ్లేలా రహదారిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో ఆధునికరిస్తున్నట్లు వివరించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ వేడుకకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దని లక్ష్యంతో వార్డులో కాలనీలను శుభ్ర పరచడం తో పాటు కట్ట వరకు చక్కటి రహదారి నిర్మాణం చేపట్టి కట్టపై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు పండుగ సమయంలో విద్యుత్ కాంతులతో అద్భుతంగా మలుస్తున్నట్లు తెలిపారు. అన్ని వసతులు కల్పించి బతుకమ్మ పండుగ విజయవంతంగా మహిళలు నిర్వహించుకునేలా చర్యలు చేపడతామని తెలిపారు.



# రైతు,విద్యుత్ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

పెద్దపల్లి జిల్లా / సుల్తానాబాద్ / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర,జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్లాంపల్లి 132ఖఉూా సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.ప్రస్తుత విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు.అదే విధంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ హిందూ దేవుళ్ళ పైన సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి మాటలు మరక్కసారి మాట్లాడితే హిందువులందరూ ఏకమై బయట తిరగనివ్వబోమని హెచ్చరించారు.అనంతరం ఎలక్ట్రిసిటీ డీ.ఈ కు వినతి పత్రం అందచేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్,కాసగోని నిర్మల,జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు రామగిరి అఖిల్,మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత, మనకీ బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శిలు కోట నాగేశ్వర్,కొల్లూరి సంతోష్,సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ యాదవ్,మాజీ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండే శంకరయ్య,యువ మోర్చ అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి,మహిళ మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్,సమ్మి రెడ్డి,పెర్క రమేష్,దాసరి వెంకటేష్,ఎర్రం సంతోష్ రెడ్డి,కొంగర అనిల్,గాజే భాస్కర్ రెడ్డి,ఆకుల లక్ష్మణ్,పొలం వేణు,వడ్లకొండ శశి,దాసరి పూర్ణచందర్,నేరెళ్ళ శ్రీనివాస్, సుబ్బని సురేష్, ఈర్ల ప్రశాంత్,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిని అప్పుల ఊబిలోకి నెట్టేశారు

**కార్మికులకు జీతాలు చెల్లించేందుకు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి**

**ఓసీపీలన్నీ కాంట్రాక్టర్ల మయంగా మారాయి.. ప్రభుత్వ బకాయిలు వెంటనే చెల్లించాలి**

**కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి లాభాల వాటా ప్రకటించాలి: ఈటల రాజేందర్**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఒకప్పుడు వేలాది కోట్ల రూపాయల డిపాజిట్లతో ఆర్థికంగా బలంగా ఉన్న సంస్థ ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కొంటోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. సింగరేణి కార్మికులకు జీతాలు చెల్లించేందుకు సైతం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ కృష్ణానగర్‌కు ఈటల రాజేందర్ విచ్చేయగా స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రామగుండం నియోజకవర్గ ఇంచార్జి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని పుష్పగుచ్ఛాలతో ఈటల రాజేందర్‌ను సత్కరించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త వేణుమలాని నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు.

### సింగరేణి ఆర్థిక పరిస్థితిపై ఆందోళన

సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈటల రాజేందర్ అన్నారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు కాంట్రాక్టర్ల మయంగా మారాయని ఆరోపించారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతతో పాటు సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు లాభాల వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆగ్రహానికి గురికాకముందే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

### హామీలు అమలు కాలేదు

సింగరేణి కార్మికులకు గత ప్రభుత్వం, ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాత విధానాన్నే కొనసాగిస్తోందని ఆరోపించారు. సింగరేణి బకాయిలు, కార్మికుల సంక్షేమం, లాభాల వాటా వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

### రైతులకు విద్యుత్‌పై ఆందోళన

రాష్ట్రంలో రైతులకు ఎనిమిది గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని ఈటల రాజేందర్ ఆరోపించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో రైతుల మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులను కాపాడుకోవడంపైనే దృష్టి పెడుతున్నారని ఆరోపించారు.

### కాళేశ్వరం నీటిని రైతులకు అందించాలి

రైతుల సమస్యలను రాజకీయ కోణంలో చూడకుండా పరిష్కరించాలని ఈటల రాజేందర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న లోపాలను సరిచేసి, నీటిని ఎత్తిపోసి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.సింగరేణి, విద్యుత్, రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జూలపాలి ప్రవీణ్ రావు, మంగీలాల్, వోల్లాల సురేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, బీజేపీ లేబర్ సెల్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య, సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనర్సయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, 8 ఇంక్లైన్ కాలనీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ సులువ పద్మ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు వెల్తూరి సరిత, జిల్లా లేబర్ సెల్ కో-కన్వీనర్ ఎల్తురీ రాజయ్య, కొట్టే నరేష్, జక్కుల పద్మ, జక్కుల ప్రవీణ్, శిలారపు కళ్యాణ్, బియ్యాల మహేందర్, పాకాల నరసింహారెడ్డి, రాజేందర్, మీస వికాస్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ మున్సిపల్ టాక్స్ చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

**మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళికృష్ణ**

**పాపినేని శ్రీనివాసరావు, అభినందించిన..**

**20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు**

ఖమ్మం/ వైరా టౌన్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

20 వ వార్డ్ శాంతినగర్ రైస్ మిల్లులకి సంబంధించిన మున్సిపాలిటీ టాక్స్ రూ 1,54,295/- లను పాపినేని శ్రీనివాసరావు బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ఆధ్వర్యంలో 20 వ వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు శ్యామ్ బాబు కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ హెల్త్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా క్రమం తప్పకుండా మున్సిపల్ టాక్స్ చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. టాక్స్ చెలించిన శ్రీనివాస రావు ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కొల్లి రమేష్ ,కర్నాటి హనుమంతురావు ,తిరుపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సౌకర్యాలకు ప్రాధాన్యం

**- పాఠశాలలకు బెంచీలు, విద్యార్థులకు ఉచిత యూనిఫాం, బూట్లు, సాక్సులు, బెల్టుల పంపిణీ**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు వారి ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయంగా నిలిచాయి. ఎన్టీపీసీ సీఎస్ఆర్‌సీడీ విభాగం సహకారంతో 21వ డివిజన్ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు లక్ష్మీపురం, వీర్లపల్లి, ఎఫ్‌సీఐ గేట్ ప్రాథమిక పాఠశాలలకు 50 బెంచీలను అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్స్, బూట్లు, సాక్సులు, బెల్టులను కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడటం, విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందుబాటులోకి రావడం వల్ల చదువుపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కార్పొరేటర్ స్వరూప సతీష్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీ స్థలాన్ని పరిశీలించిన మేయర్

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ-2లో మేయర్ మహంకాళి స్వామి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ ముస్తఫా బుధవారం స్థలాన్ని పరిశీలించారు.ఇటీవల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వీర్లపల్లి గ్రామస్థులు, ఇందిరమ్మ కాలనీలో ఇళ్లు లేని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కల్పించాలనే ఉద్దేశంతో ఇక్కడి స్థలాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో స్థలానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ మహంకాళి స్వామి రామగుండం తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వడ్లూరి రవి, కందుల సతీష్, సాంబమూర్తి, గట్ల రమేష్, ధూళికట్ట సతీష్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్‌షిప్ దరఖాస్తులకు అవకాశం

ఖమ్మం/ వైరా టౌన్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లకు సంబంధించి ఫ్రెష్, రెన్యూవల్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి సూచించారు.మొదటి సంవత్సరం విద్యార్థులు 10వ తరగతి మెమో, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కళాశాల స్టడీ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు రెండు కాపీలు, రెండు కలర్ ఫొటోలు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి.రెండో సంవత్సరం రెన్యూవల్ విద్యార్థులు మొదటి సంవత్సరం మెమో, కళాశాల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు పూర్తి జిరాక్స్, సెల్ నంబర్ వివరాలు అందించాలి. ఎస్టీ విద్యార్థులు మొదటి సంవత్సరం, రెన్యూవల్‌కు సంబంధించి (ఓటిఆర్) ఎస్ సి, ఎస్ టి ప్రక్రియను పూర్తి చేయాలని, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం, కేవైసీ వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ ఇంచార్జ్ ఎక్కిరాల రాంబాబు, కళాశాల అధ్యాపకులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆవునూర్ గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -30(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామం లో ని అంబేద్కర్ సంఘం భవనం లో పౌర హక్కుల దినోత్సవము ను ముస్తాబాద్ మండల నాయబ్ తహసీల్దార్ అపర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ అపర్ణ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం అసమానతలు ఉండకూడదని రాజ్యాంగం హక్కులను అందరికి సమానంగా ఇచ్చిందని హెచ్చు తగ్గులు కుల మత బేధాలు ఉండకూడదని అలా ఎవరైనా వేరు చేసినట్లయితే నేరుగా అధికారులకు పిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవీందర్ జీ పి ఓ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నేరెళ్ళ స్వామి, బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, వార్డు సభ్యులు స్వామి, శ్రీకాంత్, రమేష్, బాలయ్య సంఘ సభ్యులు శ్రావణ్, సింహాద్రి , రాజేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాద ఘటనలో ట్యాంకర్ డ్రైవర్‌కు 6 నెలల జైలు శిక్ష,జరిమానాలి

**- తీర్పు వెలువరించిన గోదావరిఖని**

**1వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ రామగిరి స్వారిక**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అజాగ్రత్తగా యాష్ ట్యాంకర్‌ను నడిపి గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఫార్మసిస్ట్ ఎర్రంబోతు సుజనా (51) మృతికి కారణమైన కేసులో నిందితుడైన ట్యాంకర్ డ్రైవర్ దావూద్ షేక్‌పై నేరం రుజువు కావడంతో 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ గోదావరిఖని 1వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ రామగిరి స్వారిక బుధవారం తీర్పు వెలువరించారు. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా కామటి గ్రామానికి చెందిన దావూద్ షేక్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎన్టీపీసీ పీటీఎస్‌లో నివాసం ఉంటూ స్థానిక సింగరేణి ఆసుపత్రిలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న ఎర్రంబోతు సుజనా 21-02-2018న మధ్యాహ్నం విధులు ముగించుకుని తన జూపిటర్ మోపెడ్‌పై ఎన్టీపీసీలోని ఇంటికి వెళ్తున్నారు. కవిత థియేటర్ దాటి,లయన్స్ భవన్ ఎదురుగా రాజీవ్ రహదారిపై వెళ్తుండగా వెనుక నుంచి ట్యాంకర్‌ను నడుపుతున్న దావూద్ షేక్ అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి జూపిటర్ మోపెడ్‌ను వెనుక వైపు నుంచి ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో సుజనా కిందపడగా, ట్యాంకర్ ఆమెపై నుంచి వెళ్లడంతో తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి కుమారుడు రాహుల్ మండేల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ ఎం.డి.కరీంబేగ్ కేసు నమోదు చేసి, నిందితుడిపై న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ అధికారులు అభి,ఎం.ఉదయ్, హోంగార్డు కె. తిరుపతి న్యాయస్థానంలో సాక్షులను ప్రవేశపెట్టారు.కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహీద ఫర్హీన్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెలువరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ఇన్స్పెక్టర్ ఏ. ఇంద్రసేన రెడ్డితో పాటు ప్రాసిక్యూషన్ విభాగం,కోర్టు డ్యూటీ అధికారులు, హోంగార్డును ఏసీపీ మడత రమేష్, పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

# అక్టోబర్ 5న కొత్తగూడెం కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం చేయండి - సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 30 /అక్షరం న్యూస్:**

ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను మరియు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని ఆదివాసీలంతా ఐక్యంగా విజయవంతం చేయాలని మూకమామిడి గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు.బుధవారం మొగరాలగుప్ప గ్రామంలో ఆదివాసీ నాయకులు,న్యాయవాది ఊకే రవి ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విడుదల చేసిన కరపత్రాలను ఆవిష్కరించి గ్రామస్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ...1/70 చట్టాన్ని కాపాడుకోవడం ప్రతి ఆదివాసీ బాధ్యత అన్నారు.గిరిజనేతరులు సుప్రీంకోర్టులో వేసిన కేసుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కౌంటర్ పిటిషన్ వేసి మన భూములను,మన హక్కులను కాపాడాలన్నారు.జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించి,ఏజెన్సీలో 29 జీవోలతో ప్రత్యేక చట్టం చేసి మన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలపై జరుగుతున్న అక్రమ కేసులు,అరెస్టులను వెంటనే ఆపాలని,మన భూములు – మన హక్కులు – మన భవిష్యత్తును కాపాడుకుందామని పిలుపునిచ్చారు.ఊకే శిరీష హత్య కేసులో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు మరియు మెజిస్ట్రేట్ విచారణ హామీ అమలు పరిచి శిరీష హత్యకు కారకుడైన హంతకులను శిక్షించి,హాస్పిటల్ ను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని,శిరీష కుటుంబానికి పూర్తిస్థాయి న్యాయం చేయాలని ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాబట్టి అక్టోబర్ 5 ఉదయం 11 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి – మహాధర్నా కార్యక్రమానికి



మూకమామిడి గ్రామ పంచాయతీ నుండి అధిక సంఖ్యలో పార్టీలకు అతీతంగా ఆదివాసీలు,మహిళలు,యువత,విద్యార్థులు తరలిరావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు వార్డు సభ్యులు కీసరి రాజ్ కుమార్,గడ్డం బాబు,గడ్డం సతీష్,గణేష్, వరప్రసాద్,ప్రశాంత్, పోడియం ధర్మలు,కీసరి సాయిబాబు,చిట్టెమ్మ, సాయి లత,కొండ్రు లింగమ్మ, శివరామరాజు,కుంజ చందు,రాంబాబు,సందీప్,శివ,శశాంత్,రమేష్ మరియు యశ్వంత్

# విధి నిర్వహణలో అంకితభావానికి గుర్తింపు

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా
- హెడ్ కానిస్టేబుల్ సురేందర్‌కు సుదీర్ఘ పోలీస్ సేవలకు ఘన వీడ్కోలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సమర్థవంతంగా, అంకితభావంతో విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్,గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన బొజ్జ సురేందర్‌ను బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమైన ఘట్టమని పేర్కొన్నారు.పోలీస్ శాఖలో ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ సురేందర్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీ హామీ ఇచ్చారు. సురేందర్,ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని, ఆయన పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, భీమేష్,ఆర్ఐ మల్లేశం,సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు తిరుపతి,సభ్యులు కపిల్,సురేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -30(అక్షరం న్యూస్ )**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన మరియు భారీ బహిరంగ సభ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి పోలీసులు ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ నేతలను ముందస్తు గా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.సర్పంచులు, బీ ఆర్ ఎస్ నేతలు, వినూత్న నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్ లో నే పండ్లు తోముకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తీరుకు, అక్రమ అరెస్టు నిరసన గా ఆందోళన చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తూ సిరిసిల్లలో కేటీఆర్ పై కక్షతో సభ పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో వస్తున్న రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలు సిరిసిల్ల సభలో అమలు చేస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లాలోని సమస్యలను, సిరిసిల్ల అభివృద్ధికి మూడేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. 8000 ఎకరాలు కబ్జాకు గురయ్యాయని, 2400 ఎకరాల భూమిని రికవరీ చేశామని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభలో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ ఐనా వారిలో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చిగురు నరేష్, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నరసింహ రెడ్డి,బైతి నవీన్, సర్పంచ్ రేసు రఘు మెంగని మనోహర్, శీలం స్వామి, ఎం డి నవాజ్, కరుణాకర్ సంతోష్ తదితరులు ఉన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్ల సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్:**

ములకలపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న తిమ్మంపేట గ్రామానికి చెందిన పుప్పాల రమాదేవి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.16,000/- ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎం.డి. జహీరుద్దీన్ లబ్ధిదారురాలికి ఈ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో పారదర్శకంగా అమలు చేసేలా కృషి చేస్తున్న శాసనసభ్యులు జారే ఆదినారాయణకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు, బూత్ స్థాయి అధికారి సమన్వయకర్త సురభి రాజేష్, మండల నాయకులు శనగపాటి రవి, మండల సామాజిక మాధ్యమాల సమన్వయకర్త సోయం నాగరాజు, పుప్పాల సునీల్, కటికనేని ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్లు అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు 26 పతకాలు సాధించి 111 పాయింట్లతో ఓరల్ ఛాంపియన్ షిప్ గెలుపొంది రాష్ట్ర ఛాంపియన్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిలిచింది, ఈ సందర్భంగా విజేతలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా కలిసి వారితో కొంచెంసేపు గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో మంచి భవిష్యత్ ఉందని ముఖ్యంగా అథ్లెటిక్స్ లో రాణించడం ద్వారా పోలీస్,ఆర్మీ, రైల్వే తదితర క్రీడాకోటలలో మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఇంతే కాకుండా చదువులో కూడా మెరుగుగా ఉండడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని,అథెటిక్స్ ద్వారా ఏకగ్రత, పట్టుదల,నిరంతర శ్రమ ద్వారా మంచి నైపుణ్యం గల పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ రాష్ట్ర ఛాంపియన్ లను ఆదర్శంగా తీసుకొని మరింత మంది యువత చెడు అలవాట్లకు దూరంగా అథ్లెటిక్స్ వైపు రావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. మహీధర్ వివరిస్తూ జిల్లా అథ్లెట్లు గత నాలుగు సంవత్సరాలనుండి రాష్ట్ర అథ్లెటిక్స్ విజేతలు గా రాణిస్తున్నారు అని ముఖ్యశీ గా చర్ల, కరకగూడెం, భద్రాచలం, కు చెందిన గిరిజన యువతలు అథ్లెటిక్స్ లో జాతీయ స్థాయి లో పతకలు గెలుపపొందితున్నారు అని తెలుపగా, దానికి స్పందించిన ఎస్పీ చర్ల, దుమ్ముగూడెం లో పోలీస్ శాఖ అద్వర్యం లో 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ లను అందుబాటు లోకి తీసుకువచ్చమని, భవిషత్ లో జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లు అక్కడ నిర్వహించడం ద్వారా మంచి టాలెంట్ వున్నా క్రీడాకారులు వేలుగు లోకి వస్తారాని సూచించారు.ఈ కార్యక్రమం లో అథ్లెటిక్స్ కోచ్ లు పి నాగేందర్, జే గిరి ప్రసాద్,డి.మల్లికార్జున్ లను శాలువతో ఎస్పీ సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు అభివృద్ధి పనుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర న్యూస్)సెప్టెంబరు 30:**

అధికారులు అభివృద్ధి పనుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, అధికారులు.. ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేసినప్పుడే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సమీక్ష సమావేశానికి ఎంపీడీవో కావ్య అధ్యక్షత వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఎల్నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి ప్రతి గ్రామంలో తప్పనిసరిగా ఫాం పాండ్లతో పాటు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని విబీ రామ్ టెక్నికల్ అధికారి శ్రీ నివాస్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక. ఇంటి నిర్మాణ పనుల పరిశీలనలో సర్పంచ్ లను భాగస్వాములను చేయాలని బాంజీపేట, లక్ష్మితండా సర్పంచ్ లు గైని శ్రీనివాస్, పయ్యావుల రవి డిమాండ్ చేశారు. మహిళ మండలి భవన నిర్మాణం పూర్తయినప్పటికి బిల్లులు రావడం లేదని కన్నాయిపల్లి సర్పంచ్ లోనే అంజమ్మ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక, మట్టిని తరలించే లబ్దిదారుల విషయంలో రెవెన్యూ అధికారులు సడలిం పు దోరణితో వ్యవహరించి వారికి సహకరించాలని పలువురు సర్పంచ్లు కోరారు. సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.మరళీధర్ రావు, అధికారులు రవిందర్, రాములు, ఎస్.కె.అసిఫా, సర్పంచ్లు బొల్లం ఉమారాణి, సింగిరెడ్డి సునీత, పొన్నగంటి చైతన్య, కూటికంటి ఉపేంద్ర, బొమ్మ వీరస్వామి, గొంగళ్ల అబ్రహాం. పోకల శ్రీనివాస్, వల్లాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా డాక్టర్ బొర్రా సుధాకర్ జన్మదిన వేడుకలు

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ..

వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్

**ఖమ్మం/ వైరా టౌన్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సోదరుడు, డాక్టర్ బొర్రా సుధాకర్ జన్మదిన వేడుకలను బుధవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.వైరా వైద్య పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం వైరా మండలం గొల్లపూడిలోని వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వైరాలోని పలు ప్రాంతాల్లోనూ డాక్టర్ బొర్రా సుధాకర్ అభిమానులు, అనుచరులు వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బొర్రా సుధాకర్ నిత్యం ప్రజా జీవితంలో ఉంటూ ఆపదలో ఉన్న వారికి 'నేనున్నాను' అంటూ అండగా నిలుస్తున్నారని అన్నారు. ఎంతోమంది విద్యార్థులకు సహకారం అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలిచి భరోసా కల్పించే సుధాకర్ మరిన్ని ఉద్యోగ రీతిలో మరెన్నో ఉన్నత పదోన్నతులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజల మధ్య సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ధార్నా రాజశేఖర్, నాల్ల రమేష్, ఊరుకొండ శ్రీను, మందా వెంకన్న, పర్స రామకృష్ణ, గరిడేపల్లి కిషోర్, రాచకొండ సాయి, వేముల శ్రీనాథ్, మోండ్రు బాలరాజు, ఉదారపు ప్రసాద్, వేముల గోపి, వల్లెపు మహేష్, వేముల నర్సింహారావు, శేఖర్, బండారు వంశీ, వల్లెపు మరియదాసు, తోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పిఎం సూర్యఘర్ సేవా-సేతు అవగాహన సదస్సులు

**ఖమ్మం/వైరా టౌన్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

-కేంద్ర నూతన పునరుద్ధరణీయ ఇంధన మంత్రిత్వ శాఖ, తెలంగాణ ప్రభుత్వము, టీజీఎస్పీడీసీఎల్, టీజీరెడ్కో లు సంయుక్తంగా సేవా సేతు కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలు, విద్యుత్ వినియోగదారుల్లో సోలార్ విద్యుత్ పై విస్తృత ప్రచారం కల్పించడానికి నడుం బిగించాయి.అక్టోబర్ 1 నుండి 3 వరకు మూడు రోజుల పాటు ఖమ్మం జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాల్లో స్టాళ్లు, ఏర్పాటు చేసి సోలార్ ఫలకాలు ఇంటిపై ఏర్పాటుచేసుకోవాలనుకుంటున్న ఉత్సాహవంతుల స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటారని ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మూడు కిలోవాట్ల సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొంటే రూ.78 వేల సబ్సిడీ పొందవచ్చని, ఇకపై ఇంటి కరెంట్ వాడకం పై జీరో బిల్లు సదుపాయం పొందవచ్చని తెలిపారు. జిల్లాలోని ఖమ్మం, వైరా ,సత్తుపల్లి ,మధిర కూసుమంచివిద్యుత్ డివిజన్ కార్యాలయాల ఆవరణలో ఈ సదస్సులు జరుగుతాయని, ఇందులో బ్యాంకర్లు, సోలార్ వెండర్లు, డిస్కం, రెడ్కో అధికారులు పాల్గొంటారని, కావున వినియోగదారులు లబ్దిపొందాలని కోరారు..

# సోలార్ విద్యుత్ వాడకంపై అవగాహన కార్యక్రమం

**ఖమ్మం/ మధిర సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)**

ప్రతి ఒక్క కుటుంబం సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసే అవగాహన కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ మరియు రెడ్ కో సంస్థ సంయుక్తంగా అక్టోబర్ 1 నుండి 3 తేదీ వరకు మూడు రోజులపాటు మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు.పీఎం సూర్య ఘర్ మఫ్త్ బిజిలి యోజన పథకంకింద ఈ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఒక్క విద్యుత్ కనెక్షన్ పై 78,000 వేల రూపాయలను సబ్సిడీక్రింద అందజేయనున్నారు. అంతేకాకుండా సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విద్యుత్ కంపెనీలు కొనుగోలు చేసి తద్వారా వినియోగదారులకు లబ్ధి చేకూరే విధంగా ఈ పథకం ఉన్నదని తెలియజేయనున్నారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, రెడ్కో సంస్థ మరియు నేషనల్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఆసక్తి కలిగిన వారికి తక్షణమే అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత వినియోగదారుని ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటో, కరెంట్ బిల్లు, బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని రాగలరు. కావున మధిర డివిజన్ పరిధిలోని మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలలోని ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు ఈ సౌకర్యాన్ని పొందగలరని మధిర విద్యుత్ శాఖ డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్: జిల్లా కేంద్రంలో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్మికుంటలో విశాల్ మార్ట్ ప్రారంభోత్సవం

- **ప్రారంభోత్సవం చేసిన మున్సిపాలిటీ చైర్మన్, ప్రశాంత్ కుమార్, కాకతీయ విద్యా సంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు.**



కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విశాల్ మార్ట్‌ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు స్థానికంగానే వివిధ రకాల వస్తువులు అందుబాటులోకి రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. విశాల్ మార్ట్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని నిర్వాహకులకు సూచించారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధిలో వ్యాపార వర్గాల పాత్ర ఎంతో కీలకమని, స్థానికంగా వ్యాపారాలను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని చైర్మన్ తెలిపారు. పట్టణంలో మరిన్ని నూతన వ్యాపార సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం కావడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , నూతాల శ్రీనివాస్, రవీందర్ రావు, సత్యం నిర్వాహకులు, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లకు బయలుదేరిన డోంగ్లీ కాంగ్రెస్ నాయకులు



మద్నూర్ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):
ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సిరిసిల్లలో సెప్టెంబర్ 30న నిర్వహిస్తున్న బహిరంగ సభకు డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. సిరిసిల్లలో సీఎం పర్యటన సందర్భంగా బహిరంగ సభతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు వార్తా సంస్థలు వెల్లడించాయి. ఈ సందర్భంగా బుధవారం డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో "చలో జుక్కల్ టు సిరిసిల్ల" పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డోంగ్లీ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సిరిసిల్ల సభకు తరలివెళ్లారు. సిరిసిల్ల సభకు డోంగ్లీ మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడంతో మండలంలో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పటేల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజానన్ పటేల్, మండల సర్పంచ్‌ల అధ్యక్షుడు బాచవార్ లక్ష్మణ్ పటేల్, డీసీసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యునుస్ పటేల్, ఆఫ్సర్ పటేల్, ధనంజయ్, బాలాజీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు శిక్షణకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



బాన్సువాడ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):
బాన్సువాడ కేంద్రంగా నిర్వహించిన రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా శిక్షణ ప్రశంసా పత్రాలు అందజేశారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా వార్తా సేకరణ, వార్తా రచనలో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో బాన్సువాడలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులకు వార్తల సేకరణ, వాస్తవ నిర్ధారణ, నైతిక విలువలు, చట్టపరమైన అంశాలు, డిజిటల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను పూర్తిగా నిర్ధారించుకోవాలని, ముఖ్యంగా సోషల్ మీడియా, ఏఐ ద్వారా అందుతున్న సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తర్వాతే వార్తలుగా ప్రచురించాలని సూచించారు. జర్నలిజంలో నైతిక విలువలను కాపాడుతూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి జిల్లా జర్నలిస్టు అధ్యక్షుడు రజనీకాంత్, మీడియా అకాడమీ ప్రతినిధులు, అధికారులు, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన జర్నలిస్టులకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రణవ్ బాబు

కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్: కరీంనగర్ జిల్లా కేంద్రంలో



నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఘన స్వాగతం పలికారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ముఖ్యమంత్రికి, మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సేవలు ఒకే వేదిక నుంచి అందుబాటులోకి తీసుకురావడంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలు కీలకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నూతన కార్యాలయ సముదాయం అందుబాటులోకి రావడంతో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ.ఆర్.ఓ, బి.ఎల్.ఓ లతో సర్ ప్రక్రియ సమావేశం లో పాల్గొన్న షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: కొండాపూర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో సర్ ప్రక్రియపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఈ.ఆర్.ఓ, బి.ఎల్.ఓ ల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు, అధికారుల సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశంలో పేర్కొన్నారు. ఓటర్లకు ఫామ్ 6, 8, 18 లపై ఉన్న సందేహాలు అధికారులు స్పష్టంగా తెలియజేస్తారని వారికి మనం సహకరించాలని పలు కాలనీలలో జరిగిన సమావేశాలలో పాల్గొన్న షేక్ చాంద్ పాషా బృందం.

## దళితబంధు కోసం పోరాడుతున్న వారిపై ముందస్తు అరెస్టులు

- **అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయలేరు: అకినపల్లి ప్రవీణ్**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్: దళితబంధు పథకం అమలులో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తున్న హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురిని ముందస్తుగా అరెస్టు చేయడం బాధాకరమని దళితబంధు సాధన కోసం పోరాటం చేస్తున్న అకినపల్లి ప్రవీణ్ అన్నారు. కరీంనగర్‌లో నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో, కార్యక్రమానికి ఆటంకం కలిగించే అవకాశం ఉందనే అనుమానంతో తమను అరెస్టు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు. దళితబంధు పథకం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నప్పటికీ, ఇప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం పూర్తిస్థాయిలో అందని పరిస్థితి ఉందని ప్రవీణ్ అన్నారు. ఈ సమస్యపై ప్రశ్నించిన, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన, హక్కుల కోసం పోరాడిన వందలాది మందిని ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని ఆయన పేర్కొన్నారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న వారిని అరెస్టులతో అణచివేయాలని చూడటం తగదని అన్నారు. దళితబంధు పథకం పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు ఎన్ని అరెస్టులు చేసినా తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, అరెస్టుల కంటే సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బొడ్డు భాస్కర్, సుధాకర్, అంజాద్ ఖాన్, ఇమ్రాన్ తదితరులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసినట్లు తెలిపారు. దళితబంధు అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## గ్రామీణ పరిస్థితులపై మదింపు

- **రైతుల సమస్యలు గ్రామీణ పరిస్థితులపై అధ్యయనం.**



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:–
గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సామాజిక వ్యవసాయ ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు బుధవారం మండలంలోని గట్లనర్సింగాపూర్ రైతువేదికలో గ్రామీణ మదింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రాజేశ్వర విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలకు చెందిన తుది సంవత్సరం విద్యార్థులు గ్రామ అనుబంధ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని సామాజిక వ్యవసాయ ఆర్థిక పరిస్థితులు అందుబాటులో ఉన్న వనరులు ప్రజల జీవన విధానం వ్యవసాయ కార్యకలాపాలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామీణ మదింపు విధానం ద్వారా తెలుసుకున్నారు. గ్రామ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా రైతుల అవసరాలు సమస్యలను గుర్తించి. వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలను సూచించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని విద్యార్థులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం వల్ల భవిష్యత్తులో రైతులకు అవసరమైన సూచనలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ జి. భూపాల్‌రాజ్, డాక్టర్ బి. శ్రీను, డాక్టర్ జి. భార్గవి, సర్పంచ్ బి. అజయ్‌కుమార్, ఉపసర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్. సంతోష్, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పరిస్థితులు, వ్యవసాయ సమస్యలపై విద్యార్థులకు పలు సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ జన్మదిన వేడుకలు



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్:–

హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని సతీష్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సురేందర్ మాట్లాడుతూ.. వొడితల సతీష్‌కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఆయనకు భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేసే అవకాశం లభించాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సతీష్‌కుమార్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, సంగ సంపత్, సల్పాల తిరుపతి, ధర్నా శ్రీనివాస్, శనిగరపు సదానందం, గుడికందుల రాజు, గద్ద కుమారస్వామి, శిఖ ప్రదీప్, రాగం రమేష్, కండే సుధాకర్, తాళ్ల జయంత్, బొల్లంపల్లి సుకుమార్, రచ్చ సంపత్, మాడుగుల సుభాష్, పోలు మహేందర్, మద్దె రాజు, గుడికందుల తిరుపతి, కండే చిరంజీవి, జక్కుల రాజు, కొత్తగట్టు రజినీకాంత్, జనగాని సమ్మయ్య, అంబాల బక్కరాజు, మేకల మహేందర్, గద్వాల ప్రశాంత్, రేణిగుంట్ల శ్రీనాథ్, శిఖ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఎంఎస్‌పీ మహిళా మండల కమిటీ ఎన్నిక



కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 30/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలంలో మహాజన సోషలిస్టు పార్టీ మహిళా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా చిలుమల మనోహర, ఉపాధ్యక్షురాలిగా మైస రజిత, గుల్లి విమల ఎన్నికయ్యారు. సభ్యులుగా అల్లూరి మౌనిక, గుల్లి తిరుమల, గుల్లి ప్రియాంక, మైసా చిలకమ్మ, రాగుల ఓదమ్మ, గాజుల లక్ష్మి, బుర్ర రాజేశ్వరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు రుద్రా వరపు రామచంద్రం మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, మహిళా విభాగం కన్వీనర్ బొద్దుల వాణి మాదిగ, మండల ఇన్‌చార్జి తునికి వసంత్ మాదిగ తదితరులు హాజరయ్యారు. మహిళలు హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న కరీంనగర్‌లో నిర్వహించనున్న మద్యపాన నిషేధ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్ –:

జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వరస్తూ అనారోగ్యంతో ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ హరి గోపాల్ కుటుంబానికి బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.

# నిజాన్ని నిర్భయంగా రాయాలి.. నైతిక విలువలను కాపాడాలి





- **జర్నలిజంలో వాస్తవ నిర్ధారణ, ప్రజా సమస్యలపై దృష్టి అవసరం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

బాన్సువాడ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

ప్రజాస్వామ్యంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందని, జర్నలిస్టులు ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిజాన్ని నిర్భయంగా రాయడంతో పాటు నైతిక విలువలను కాపాడుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. వార్తలు ప్రచురించే ముందు వాస్తవాలను నిర్ధారించుకోవడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. బాన్సువాడలోని ఎస్.ఆర్.ఎన్.కె డిగ్రీ కళాశాలలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, మండలాలకు చెందిన జర్నలిస్టుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో సుమారు 500 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జర్నలిస్టులకు క్రైమ్, సివిల్, రెవెన్యూ తదితర అంశాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ. ఐ ), సోషల్ మీడియా విస్తృతంగా వినియోగంలోకి వచ్చిన నేపథ్యంలో వార్తా సేకరణలో మరింత జాగ్రత్త అవసరమని కలెక్టర్ సూచించారు. ఏఐ లేదా సోషల్ మీడియా ద్వారా అందిన సమాచారాన్ని వెంటనే వార్తగా ప్రచురించకుండా ఒకటికి రెండుసార్లు వాస్తవాలను ధృవీకరించిన తర్వాతే ప్రచురించాలని తెలిపారు. సమాచారాన్ని నిర్ధారించుకోవడమే జర్నలిజం విశ్వసనీయతను పెంచుతుందని పేర్కొన్నారు.

### ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలని పిలుపునిచ్చారు. పత్రికలు, టీవీ ఛానళ్లు, డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు చేరే వార్తలు వాస్తవాధారంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తలను ప్రచురించడానికే పరిమితం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారధులుగా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టులకు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, ముఖ్యంగా సమాచార హక్కు చట్టం (ఆర్. టి. ఐ )ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మకుండా ఫ్యాక్ట్ చెకింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను జర్నలిజం నాణ్యత, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునేందుకు ఉపయోగించుకోవాలని అన్నారు.

### తొమ్మిది మంది సీనియర్ జర్నలిస్టులతో శిక్షణ:

రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో తొమ్మిది మంది సీనియర్ జర్నలిస్టులు, ఎడిటర్లు పాల్గొని వార్తా సేకరణ, వార్తా రచన, జర్నలిస్టుల నైతిక విలువలు, చట్టపరమైన అంశాలు, డిజిటల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర అంశాలపై జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా ఆధునిక జర్నలిజంలో వస్తున్న మార్పులు, వార్తలను వేగంగా సేకరించడంతో పాటు వాటి నిజా నిజాలను నిర్ధారించుకోవాల్సిన అవసరం, చట్టపరమైన అంశాలపై అవగాహన వంటి విషయాలపై జర్నలిస్టులకు ఉపయోగకరమైన సూచనలు అందాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీపీఆర్వో ఎన్.వై. గిరి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, కామారెడ్డి జిల్లా జర్నలిస్టు అధ్యక్షుడు రజనీకాంత్, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు శిక్షణకు హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ముగింపు కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేశారు.

### విశ్లేషణ:

ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రస్తుత జర్నలిజంలో అత్యంత కీలకమైన మూడు అంశాలు---వాస్తవ నిర్ధారణ, నైతిక విలువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం---పై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియా, ఏఐ ద్వారా సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతున్న సమయంలో, వేగం కంటే వార్త విశ్వసనీయతకు ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశం ఈ కార్యక్రమంలో ప్రధానంగా నిలిచింది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, బాధ్యతాయుతమైన వార్తా రచన ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర మరింత కీలకంగా మారుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా నలు మూలల జర్నలిస్టులు పాల్గొన్నారు.



# నారాయణపురంలో పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య శిబిరం

- **స్వచ్ఛతా హి సేవాలో భాగంగా నిర్వహణ**
- **పారిశుధ్య కార్మికులకు బీపీ, షుగర్ పరీక్షలు**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యే సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.

### సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి మడకం కుమారి ఆంధ్రయ్య, ఉప సర్పంచ్ ఆకుల శీను, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.

### బీపీ, షుగర్ స్థాయిల పరిశీలన

హెల్త్ క్యాంప్‌లో భాగంగా పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి బ్లడ్ ప్రెజర్ (బీపీ), షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి అవసరమైన సూచనలు అందించడంతో పాటు మందులను కూడా అందజేశారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



### పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. వర్షాలు, ఎండలు వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు.

### ఏఎన్ఎంల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

ఈ ఆరోగ్య శిబిరంలో ఏఎన్ఎం శాంతి కుమారి, ఏఎన్ఎం బండారి వెంకటలక్ష్మి దగ్గరుండి పంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ స్థాయిలను పరిశీలించి, అవసరమైన వారికి ఆరోగ్య సూచనలు చేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్న సిబ్బంది వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పురం గ్రామపంచాయతీ ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. తమ ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించి వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల సిబ్బంది సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పరిశుభ్రతతో పాటు పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

## దేశంలో పెరుగుతున్న అల్జీమర్స్ వ్యాధి కేసులు.. లక్షణాలను ముందే గుర్తించాలంటున్న నిపుణులు..

వయసు పెరుగుతున్న కొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం, విషయాలను గుర్తుంచుకోవడంలో ఇబ్బంది పడడం సహజమేనని భావిస్తూ ఉంటారు. అయితే జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం, రోజువారీ పనులను నిర్వహించే విధానంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తే వాటిని వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మార్పులుగా నిర్లక్ష్యం చేయకూడదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దేశంలో వృద్ధుల్లో చిత్తవైకల్యం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ మార్పులను తొలిదశలోనే గుర్తించి వైద్యుల సలహా తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు. ప్రస్తుతం భారత్‌లో 60 ఏళ్లు పైబడిన వారిలో సుమారు 88 లక్షల మంది చిత్తవైకల్యంతో జీవిస్తున్నట్లు అంచనా. ఈ సంఖ్య 2036 నాటికి దాదాపు 1.69 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు.

### అల్జీమర్స్ కేసులే అధికం..



చిత్తవైకల్యం కేసుల్లో ఎక్కువ భాగం అల్జీమర్స్ వ్యాధికి సంబంధించినవే. ఇది మెదడులోని నాడీకణాలను క్రమంగా దెబ్బతీసే ప్రగతిశీల నాడీ సంబంధిత వ్యాధి. జ్ఞాపకశక్తి తగ్గడం మాత్రమే కాకుండా ఆలోచించడం, మాట్లాడడం, నిర్ణయాలు తీసుకోవడం, స్వతంత్రంగా రోజువారీ పనులు చేసుకోవడం వంటి సామర్థ్యాలపై కూడా దీని ప్రభావం పడుతుంది. అల్జీమర్స్ లక్షణాలు బయటకు కనిపించడానికి చాలా సంవత్సరాల ముందే మెదడులో మార్పులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మెదడులో అమైలాయిడ్ అనే ప్రొటీన్ అసాధారణంగా పేరుకుపోవడం వంటి మార్పులు సాధారణ లక్షణాలు కనిపించడానికి సుమారు 20 ఏళ్ల ముందే ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## రాములమ్మ మృతి కుటుంబానికి తీరని లోటు

- 45 ఏళ్లుగా ప్రజా ఉద్యమంలో రాములమ్మ కుటుంబం.
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్ -: 104 ఏళ్ల సుదీర్ఘ జీవితం గడిపిన భాగం రాములమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా పేర్కొన్నారు. మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ భాగం శేషభూషణం మాతృమూర్తి భాగం రాములమ్మ (104) బుధవారం వయోభారంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సీతంపేటలోని వారి నివాసానికి చేరుకుని రాములమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. శేషభూషణం కుటుంబం గత 45 ఏళ్లుగా ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమంతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేస్తోందన్నారు. ప్రజా జీవితంలో కొనసాగుతున్న ఈ కుటుంబానికి సీపీఐ శ్రేణులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసానిచ్చారు. నివాళులర్పించినవారిలో సీపీఐ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, నాయకులు తాళ్లూరి ధర్మారావు, లావుడియా గోపి, వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు, సర్పంచ్ గరిక ఉపేందర్, ముక్కెర మురళి, దండు నాగేశ్వరరావు, కుమారి కృష్ణ, వెంకన్న, శంకర్, మండే నాగేశ్వరావు, దొడ్డ శ్రీను, కృష్ణ, కొండపల్లి నరేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్ లైన్ పనులకు గ్రామ ప్రజలు సహకరించాలి.. ఏడిఈ ఎం రవికుమార్..



భద్రాద్రి కొత్తగూడెం / అన్నపురెడ్డిపల్లి /సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్ -:

మండల పరిధిలోని పెంట్లం 33/11 కెవి సబ్ స్టేషన్ కు సంబంధించిన 33 కెవి విద్యుత్తు లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్నపురెడ్డిపల్లి గ్రామ ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ ఎం రవికుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పెరిగిన విద్యుత్ డిమాండ్, లోవోల్టేజ్ సమస్యను అధిగమించడానికి పెంట్లం సబ్ స్టేషన్కు ములకలపల్లి మండలం కమలాపురం నుండి రెండవ 33 కెవి లైన్ ను తీసుకువస్తున్నామని, అయితే మండల కేంద్రంలోని బాలాజీ నగర్ నుండి లైన్ రావడంతో ఆ ప్రాంత పలు కుటుంబాలు అభ్యంతరం చెబుతున్నారని దీనివలన పనులు ఆలస్యం అవుతున్నాయని, ఈ లైన్ పూర్తి అయితే మండలంలోని సుమారు 20 గ్రాములకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని, రైతులకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడం సులభం అవుతుందని, గ్రామం నుంచి వచ్చే లైన్ వైరుకు దృఢమైన ప్లాస్టిక్ ఉంటుందని, దానివలన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగదని ఎవరు భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని, విద్యుత్ శాఖ తరపున పూర్తి హామీ ఇస్తున్నామన్నారు. వానలు, ఈదురుగాలులు దృఢంగా వచ్చినప్పుడు పెంట్లం సబ్ స్టేషన్ కు పెనుబల్లి నుంచి వచ్చే సరఫరా నిలిచిపోతుందని, దానికి ప్రత్యామ్యాయంగా కమలాపురం లైన్ ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## జర్నలిస్టు లక్ష్మణ్‌కు కలెక్టర్ చేతుల మీదుగా శిక్షణ పత్రం



మద్నూర్ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

బాన్సువాడ కేంద్రంలో నిర్వహించిన జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన మన తెలంగాణ -- డోంగ్లీ రిపోర్టర్ లక్ష్మణ్కు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శిక్షణ పత్రాన్ని అందజేశారు.జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత పెంపొందించడంతో పాటు, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా వార్తా సేకరణ, వాస్తవాల నిర్ధారణ, బాధ్యతాయుతమైన జర్నలిజం తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన జర్నలిస్టులకు కలెక్టర్ చేతుల మీదుగా శిక్షణ పత్రాలను అందజేశారు. మన తెలంగాణ -- డోంగ్లీ రిపోర్టర్ లక్ష్మణ్ శిక్షణ పత్రం అందుకోవడం పట్ల జర్నలిస్టు వర్గాలు అభినందనలు తెలిపారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి....





- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు తప్పనిసరి..
- వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్‌లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు..
- లేఔట్ దరఖాస్తులపై సంయుక్త తనిఖీ నివేదికలను అక్టోబర్ 15లోగా సమర్పించాలి..
- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న లేఔట్ అనుమతులపై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలు, ఎన్‌ఓసీల స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ లేఔట్ కమిటీ సమావేశం అనంతరం అనుమతులు మంజూరైనప్పటికీ కొంతమంది దరఖాస్తుదారులు ఆన్లైన్‌లో అనుమతులు మంజూరు కాలేదని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇకపై లేఔట్ కమిటీ ఆమోదం పొందిన వెంటనే సంబంధిత ఆన్లైన్ మంజూరు ప్రక్రియను మూడు రోజుల్లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లేఔట్ అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలన, సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత లేఔట్ భూమి చెరువులు, నీటి వనరులు, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను పరిశీలించి అవసరమైన ఎన్‌ఓసీలు, నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లేఔట్‌లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.లేఔట్‌లో స్ట్రీట్ లైట్స్, సీవరేజ్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితు ల్లోనూ అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు, నీటి ప్రవాహ మార్గాలు ఉన్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు సాంకేతిక పరి జ్ఞానాన్ని వినియోగిస్తూ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని తెలిపారు.అనుమతులు మంజూరు చేసిన అనంతరం కూడా వాటిలో పేర్కొన్న నిబంధనలను లేఔట్ అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నివేదికలకు స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సంయుక్త పరిశీలన అవసరమైన లేఔట్లకు సంబంధించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను అక్టోబర్ 15వ తేదీలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ అవగాహన సదస్సు





- చేనేత కార్మికుల సమస్యల కోసం బిజెపి నేతల పర్యటన

కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 30/ అక్షరం న్యూస్:

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం రోజున జమ్మికుంట పట్టణంలో శంకర్ నందన గార్డెన్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా, స్థానిక శతరంజి చేనేత (నేతన్నల) కార్మికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలో పర్యటించి వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు . ఆయా కార్యక్రమాలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు హాజరై , దిశా నిర్దేశం చేశారు.

### ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అవగాహన

కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ కుల వృత్తులవారి అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 'పీఎం విశ్వకర్మ' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం, ఆధునిక శిక్షణ , రాయితీ రుణాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

### చేనేత కార్మికుల సమస్యల పరిశీలన

జమ్మికుంటలో ప్రసిద్ధి చెందిన శతరంజి చేనేత కార్మికుల (నేతన్నల) పని ప్రదేశాలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేతన్నలు ఎదుర్కొంటున్న ముడి సరుకు కొరత, గిట్టుబాటు ధరల సమస్య మరియు జీవన ప్రమాణాల మెరుగుదలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలోబిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు ,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ జోనల్ ఇంచార్జ్ కందికట్ల సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శి ఆడిచర్ల రాజు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ- గణపతి, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన- శంకర్, గుర్రం కావ్య -పరశురాములు, సర్పంచ్ కే విడ కుమార్ స్వామి, ఓబీసీ మోర్చా నాయకులు రాచకొండ కొమురయ్య, టంగుటూరి రాజ్ కుమార్, కదర్ల రతన్ కుమార్, గర్దాస్ సతీష్, సంపెల్లి సంపత్ రావు, ఇంగిలి ప్రభాకర్, నరాల రాజశేఖర్, కైలాసకోటి గణేష్, ఆడవాల శ్రీధర్, పొన్నగంటి రవికుమార్, దయ్యాల ప్రభాకర్, సిరియాల విజయ్, ఆకుల పోచయ్య, కడెం సతీష్, గుర్రం సంతోష్, నాగపురి విక్రం, కడిపికొండ వీరారెడ్డి, పొనగంటి సతీష్, ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా అబ్బాస్ మియా



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్/ సెప్టెంబరు 30: మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని నిడిగొండకు చెందిన మహ్మద్ అబ్బాస్ మియాను స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియమించారు. ఈ మేరకు అబ్బాస్ మియాకు ఎమ్మెల్యే బుధవారం నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అబ్బాస్ మియా మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకా న్ని వమ్ము చేయకుండా, బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి కి మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



చిగురుమామిడి/సెప్టెంబర్ 30, అక్షరం న్యూస్,

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ,కర్వేద మహేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ బోయిని రమేష్ ,మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ ,ఉప సర్పంచ్లు కాశ బోయిన విజయలక్ష్మి, కాసర్ల హరీష్ , రైతు బంధు సభ్యులు తిరుపతి మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, సన్నిల మల్లేశం, పిల్లి వేణు, బుర్ర తిరుపతి, నాగేల్లి రాజిరెడ్డి, శ్యామకూర సంపత్ రెడ్డి, జక్కుల రవీందర్ , వార్డ్ మెంబర్ అశోక్ మాజీ వార్డ్ మెంబర్ మన్యాల నాగిరెడ్డి నాయకులు తాటికొండ సందీప్ రెడ్డి నాయకులు శరభంద రెడ్డి దోనపాటి కృష్ణారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేట మండలంలో విద్యుత్ రంగానికి భారీ ఊతం

- రూ.6.5 కోట్లతో రెండు నూతన సబ్‌స్టేషన్లకు శ్రీకారం
- 5.4 కి.మీ 33 కేవీ లైన్‌తో గిరిజన గ్రామాలు, రైతులకు మెరుగైన సరఫరా



భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండల పరిధిలో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణలో భాగంగా రూ.6.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ కావాడిగుండ్ల, 33/11 కేవీ తిరుమలకుంట విద్యుత్ ఉపకేంద్రాలను టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ వి. మోహన్ రావు ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన ఈ విద్యుత్ ఉపకేంద్రాలను టెక్నికల్‌గా ఛార్జ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

### గంగారం వరకు కొత్త విద్యుత్ లైన్

అశ్వారావుపేట 220/132/33 కేవీ విద్యుత్ కేంద్రం నుంచి 33/11 కేవీ గంగారం విద్యుత్ ఉపకేంద్రం వరకు సుమారు 5.4 కి.మీ పొడవున నూతనంగా నిర్మించిన 33 కేవీ విద్యుత్ లైన్‌ను కూడా టెక్నికల్‌గా ఛార్జ్ చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.

### గ్రామాలకు మెరుగుపడనున్న విద్యుత్ సరఫరా

నూతన విద్యుత్ ఉపకేంద్రాలు, 33 కేవీ లైన్ అందుబాటులోకి రావడంతో అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం సెక్షన్ పరిధిలోని గ్రామాలకు, ముఖ్యంగా గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. సరఫరాలో అంతరాయాలను తగ్గించి నాణ్యమైన, స్థిరమైన విద్యుత్ అందించేందుకు ఈ మౌలిక వసతులు దోహదపడనున్నాయి.

### వ్యవసాయ రంగానికి ఊరట

గిరిజన గ్రామాల్లో గృహ అవసరాలతో పాటు వ్యవసాయ రంగానికి కూడా మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడంతో రైతులకు ప్రయోజనం చేకూరనుంది. నూతన ఉపకేంద్రాల ఏర్పాటుతో విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు భవిష్యత్తులో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు వీలు కలుగుతుంది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ జి. మహేందర్, డీఈ (కన్స్ట్రక్షన్) శ్రీ బి. వెంకటేశ్వర్లు, డీఈ (ఆపరేషన్) శ్రీ జె. భద్రు పవర్, ఏడీఈలు శ్రీ బి. వెంకటరత్నం, శ్రీ బి. రాంబాబు, శ్రీమతి మానస, ఏఈలు శ్రీ కే. వెంకటేశ్వర్లు, శ్రీ రామకృష్ణ, శ్రీ నరసింహారావు, శ్రీమతి మేఘన పాటు ఓ ఊ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల

# ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.....





- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి..
- డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి..
- 25 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులను గుర్తించి నమోదు చేయాలి..
- ఫారం-18ను పట్టభద్రత ధృవీకరణ పత్రంతో సమర్పించి ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి..
- గతంలో 84 వేల మంది నమోదు కాగా, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను నమోదు చేయడమే లక్ష్యం..
- పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..
- వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్)

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్--ఖమ్మం-- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ. ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి నోటీసులు అందజేశామని, 1,36,208 మంది ఓటర్ల హియరింగ్ పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 5,460 ఫారం-6, 1,172 ఫారం-7 దరఖాస్తులు, 9,087 ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అభ్యంతరాల సమర్పణకు అక్టోబర్ 7 చివరి తేదీ అని, నవంబర్ 5 వరకు నోటీసుల ప్రక్రియ, అభ్యంతరాల పరిష్కారం అనంతరం నవంబర్ 9న తుది ఎస్ఐఆర్ జాబితా ప్రచురించే ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

### ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి..

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఎన్నికల సమయంలో పట్టభద్రులు తప్పనిసరిగా తాజాగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తేది: 31-10-2023 నాటికి పట్టభద్రులైన అర్హులు, 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని రూపొందించే ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం-18ను పట్టభద్రత ధ్రువీకరణ పత్రంతో సంబంధిత ఈఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

### 2 లక్షల మంది పట్టభద్రుల నమోదు లక్ష్యం:

గతంలో ఖమ్మం జిల్లాలో సుమారు 84 వేల మంది పట్టభద్రులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోస్టర్లు, అవగాహన వీడియోలు రూపొందించి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు:

జిల్లాలోని ప్రతి డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించి కళాశాల నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు తీసుకొని, అర్హులైన పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో మొత్తం ఓటర్ల జాబితాను పరిశీలించి, 25 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులైన వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.

### ఎమ్మెల్సీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి:

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓటు తదితర అంశాలపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలి, ప్రాధాన్యతా ఓటు విధానం ఎలా ఉంటుంది అనే అంశాలపై అవసరమైన అవగాహన వీడియోలను రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఓటర్ జాబితా నమోదు నోటిఫికేషన్ 28-09-2026న, మొదటి పునఃప్రచురణ 15-10-2026న, రెండో పునఃప్రచురణ 25-10-2026న జరుగుతుందని తెలిపారు. ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు 06-11-2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా ముద్రణ 20-11-2026 నాటికి పూర్తి చేసి, 25-11-2026న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాలను 25-11-2026 నుంచి 10-12-2026 వరకు స్వీకరిస్తామని, వాటిని 25-12-2026 లోపు పరిష్కరించి, 30-12-2026న తుది ఓటరు జాబితాను ప్రచురించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్‌డీసీ సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీఆర్ ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సీపీఎం పార్టీ ప్రతినిధులు డి. తిరుపతి రావు, ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధులు అన్నెం గోపాల్ రావు, జి. సూర్యనారాయణ, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
- ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

మద్నూర్ / సెప్టెంబర్ 30 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో జిల్లా స్థాయి కిసాన్ మేళా--2026ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, రాయితీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.




పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, ప్రభుత్వ పథకాల సమాచారం వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అందుబాటులో ఉంటుందని తెలిపారు. 42 ప్రదర్శన శాలలు ఏర్పాటుకిసాన్ మేళాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలు, ప్రభుత్వ పథకాలు, రాయితీలపై అధికారులు వివరించారు. మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలో వ్యవసాయ, అనుబంధ శాఖలకు సంబంధించిన 42 ప్రదర్శన శాలలు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో రైతులు వీటిని సందర్శించి వ్యవసాయ పరికరాలు, పంటల సాగు విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు, అనుబంధ రంగాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజగౌడ్, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్, సుధాకర్, శ్రీనివాస్, అనంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవి తేజతో పాటు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వేను సకాలంలో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్





**విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**మేధో వైకల్యం కలిగిన విద్యార్థులకు ఇంటి వద్దే విద్యాబోధన అందించాలి.**

భద్రాద్రి కొత్తగూడెం / చుంచుపల్లి / సెప్టెంబర్ 30 / అక్షరం న్యూస్ -:చుంచుపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృతంగా పర్యటించి భూ రీ సర్వే ప్రక్రియను పరిశీలించడంతో పాటు చుంచుపల్లి తండా ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా చుంచుపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సర్వే పురోగతి, భూ సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చుంచుపల్లి గ్రామ పరిధిలో మొత్తం 2 వేల 27 ఎకరాల 30 గుంటల భూమి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భూములతో పాటు వ్యవసాయ భూముల భూ రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూ సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించడంతో పాటు, సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించి భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం చుంచుపల్లి తండా ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, విద్యాబోధన, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా ప్రగతిని, పాఠ్యాంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి సారించి, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

మేధో వైకల్యం కలిగిన విద్యార్థులను గుర్తించి, వారి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అటువంటి విద్యార్థులకు ఇంటి వద్దే విద్యాబోధన అందించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యకు దూరం కాకుండా, వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, తాగునీరు, పారిశుధ్యం తదితర సదుపాయాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

భూ రీ సర్వేను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ నాగరాజు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# స్టేజ్‌పైనే యాంకర్ సుమ కన్నీళ్లు!

టాలీవుడ్‌లో యాంకర్ సుమ కనకాల గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దశాబ్దాలుగా తనదైన యాంకరింగ్ శైలితో ప్రేక్షకులను అలరిస్తున్న సుమ.. సినిమా ఈవెంట్లు, ప్రీ రిలీజ్ వేడుకలు, టీవీ షోలు, ప్రమోషనల్ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఎలాంటి ఈవెంట్ అయినా తన మాటతీరుతో, చురుకైన టైమింగ్‌తో, హాస్యంతో నడిపించగల యాంకర్‌గా సుమకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మాతృభాష తెలుగు కాకపోయినా.. తెలుగుపై పట్టు సాధించి అద్భుతంగా మాట్లాడటం ఆమెకు మరో ప్రత్యేకత. సుమ తన కెరీర్‌ను నటిగా ప్రారంభించారు. పలు సీరియల్స్‌లో నటించిన ఆమె.. 'వేయిపడగలు' సీరియల్‌తో ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత యాంకరింగ్ వైపు అడుగులు వేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. చిన్న సినిమాల నుంచి స్టార్ హీరోల సినిమా వరకు దాదాపు అన్ని రకాల సినిమా ఈవెంట్లకు యాంకరింగ్ చేస్తూ వచ్చారు. టెలివిజన్ షోలతో పాటు సినిమా ప్రమోషన్లలోనూ సుమ పేరు ఒక బ్రాండ్‌గా మారిపోయింది. ఇలాంటి సుదీర్ఘ ప్రయాణం సాగించిన సుమకు తాజాగా స్టార్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి, గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఈ ప్రత్యేకమైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లలో హీరోలు, హీరోయిన్లు లేదా దర్శకుల గురించి ప్రత్యేకంగా ఏవీలు ప్రదర్శిస్తుంటారు. అయితే ఈసారి రాజమౌళి మాత్రం అందుకు భిన్నంగా యాంకర్ సుమ కోసం ప్రత్యేకంగా ఒక ఏవీని సిద్ధం చేయించారు. స్టేజ్‌పైకి వచ్చిన రాజమౌళి.. ప్రీ రిలీజ్ ఈవెంట్లకు అసలైన హీరో సుమ అంటూ ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం సుమ 25 ఏళ్ల యాంకరింగ్ ప్రయాణాన్ని గుర్తు చేస్తూ రూపొందించిన ప్రత్యేక ఏవీని ప్లే చేయించారు. ఈ ఏవీలో సుమ సినీ ప్రయాణంలోని అనేక ఆసక్తికరమైన ఘట్టాలను చూపించారు. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్, ఎస్.ఎస్. రాజమౌళితో ఆమె చేసిన



ఇంటర్వ్యూలకు సంబంధించిన పలు సన్నివేశాలను ఇందులో పొందుపరిచారు. 'స్టూడెంట్ నంబర్ 1' సినిమా నుంచి ప్రారంభమైన సుమ ఫిల్మ్ యాంకరింగ్ ప్రయాణానికి సంబంధించిన జ్ఞాపకాలను కూడా ఈ ఏవీలో చూపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'బాహుబలి' ప్రమోషన్స్‌తో పాటు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్‌లో సుమ పాల్గొన్న సందర్భాలను కూడా ఇందులో చూపించారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ 'బిగ్‌బాస్ తెలుగు' మొదటి సీజన్‌కు హోస్ట్‌గా వ్యవహరించిన సమయంలో సుమతో జరిగిన సంభాషణలకు సంబంధించిన క్లిప్స్‌ను కూడా ఏవీలో జత చేశారు. ఈ స్పెషల్ ఏవీలో జూనియర్ ఎన్టీఆర్ గతంలో సుమ గురించి చేసిన ఓ ఆసక్తికర కామెంట్ కూడా హైలైట్‌గా నిలిచింది. సుమ సినిమాల్లో నటిస్తే ఎలాంటి పాత్రలు ఎంచుకుంటారనే విషయంపై ఎన్టీఆర్ సరదాగా చేసిన వ్యాఖ్యలను కూడా ఇందులో చూపించారు. దీంతో ఏవీ చూస్తున్న సమయంలో ప్రేక్షకులు, ఈవెంట్‌కు హాజరైన సినీ ప్రముఖులు నవ్వుకున్నారు. అదే సమయంలో సుమతో రాజమౌళి చేసిన పలు ఇంటర్వ్యూలకు సంబంధించిన క్లిప్స్‌ను కూడా ఏవీలో ప్రదర్శించారు. సుమతో రాజమౌళికి ఉన్న సుదీర్ఘ పరిచయం, ఆమె యాంకరింగ్‌పై ఆయన గతంలో వ్యక్తం చేసిన ప్రశంసలను కూడా ఇందులో చూపించడం విశేషం. తన 25 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన అరుదైన జ్ఞాపకాలను ఒక్కసారిగా తెరపై చూసిన సుమ భావోద్వేగానికి గురయ్యారు. ఏవీ పూర్తయ్యే సమయానికి ఆమె కళ్లలో నీళ్లు కనిపించాయి. స్టేజ్‌పైనే ఎమోషనల్ అయ్యారు. తన గురించి ఇంత ప్రత్యేకంగా ఏవీ రూపొందిస్తారని ఊహించలేదని సుమ పేర్కొన్నారు. సాధారణంగా ఇతరుల గురించి ఏవీ ప్లే చేసినప్పుడు వారి గురించి మాట్లాడటం సులభంగా ఉంటుందని, కానీ తన గురించి ఇలాంటి ఏవీ ప్లే చేయడంతో ఏం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని సుమ భావోద్వేగంతో చెప్పారు. ఇంత మంచి ఏవీని రూపొందించిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## థియేటర్లలో తమన్నా కోసం ఛఠ్ పూజ..



బాలీవుడ్ నటులు సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటించిన 'ది వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం ప్రదర్శిత మవుతున్న థియేటర్లలో ప్రస్తుతం ఒక అరుదైన, ఆసక్తికరమైన దృశ్యం ఆవిష్కృతమవు తోంది. ముఖ్యంగా బీహార్, దాని పరిసర ప్రాంతాల్లోని ప్రేక్షకులు సినిమా హాళ్లను ఛఠ్ పూజ వేడుకలకు వేదికలుగా మార్చే స్తున్నారు. ఈ చిత్రంలో బీహార్ ప్రజల అతిపెద్ద పండుగైన ఛఠ్ పూజ నేపథ్యంలో కొన్ని కీలక సన్నివేశా లను తెరకెక్కించారు. అంతేకాకుండా, 'బీహార్ కోకిల'గా ప్రసిద్ధి చెందిన దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన సుప్రసిద్ధ 'ఛఠీ మైయా' భక్తిగీతాన్ని ఈ సినిమాలో చేర్చారు. థియేటర్లలో ఈ పాట వస్తున్న సమ యంలో ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళలు భక్తి పారవశ్యంలో మునిగి పోతున్నారు. ప్రేక్షకులు తమ ఇళ్ల నుంచి 'ఠేకువా' అనే సంప్రదాయ పిండి వంటను ప్రసాదంగా తీసుకువచ్చి, ఆ పాట ప్రసారమవుతున్న సమయంలో తోటి ప్రేక్షకులకు పంపిణీ చేస్తున్నారు. కొన్ని థియేటర్లలో ప్రేక్షకులు ఛఠ్ పూజ సమయంలో ధరించే సంప్రదాయ వస్త్రాలతో సినిమాకు హాజరవు తుండటం విశేషం. సినిమా ప్రదర్శనను ఒక పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తూ వారు తమ భక్తిని చాటుకుంటున్నారు. వీటికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న 'ది ప్యారడైజ్' టీమ్!



విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని టాలీవుడ్ నేచురల్ స్టార్ నానితో పాటు 'ది ప్యారడైజ్' చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. సినిమా సక్సెస్ కావడంతో పాటు, ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనకు కృతజ్ఞతగా టీమ్ అంతా కలిసి విజయవాడకు పయనమయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ఇటీవల భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచి బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. తొలి రోజే రూ.80 కోట్లకు పైగా వసూలు చేసి నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా 'ది ప్యారడైజ్' సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం ఈ సినిమా రూ.200 కోట్ల క్లబ్ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడ చేరుకున్న నానికి ఆలయ అధికారులు మరియు వేద పండితులు ఘన స్వాగతం పన్నారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరియు చిత్ర బృందం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు నానికి వేదాశీర్వచనం అందించి, అమ్మవారి శేషవస్త్రాలు మరియు తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహార్ కథానాయకిగా నటించగా, మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో ప్రేక్షకులను అలరించారు.

## ఆసక్తికరంగా 'ప్రహార్' ట్రైలర్!



బాలీవుడ్ ప్రముఖ నటుడు రాజ్ కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ప్రహార్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఉజ్వల్ నికమ్' . దేశాన్ని షాక్‌కి గురిచేసిన ముంబై ఉగ్రరూప దాడుల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. దేశం గర్వించదగ్గ ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. ముఖ్యంగా 26/11 ముంబై ఉగ్రదాడి సమయంలో అజ్మల్ కసబ్ కేసుకు సంబంధించి ఆయన చేపట్టిన సాహసోపేతమైన వాదనలు, కోర్టు రూమ్ డ్రామా మరియు ఆయన వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ బయోపిక్‌లో ఉజ్వల్ నికమ్ పాత్రలో టాలెంటెడ్ యాక్టర్ రాజ్ కుమార్ రావు తన నటనతో మెప్పించనున్నారు. ఆయన సరసన వామికా గబ్బి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, జైదీప్ అహ్లావత్, సికందర్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అవినాష్ అరుణ్ ధవారే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ మ్యాడాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేష్ విజన్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 16, 2026 న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# నాలుగొందలు సరిపోలె..

## గిల్ డబుల్ సెంచరీతో టీమిండియా అలవోక విజయం..!

గువాహటి గువాహటిలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) రికార్డు డబుల్ సెంచరీతో రెచ్చిపోయాడు. వెస్టిండీస్ నిర్దేశించిన 406 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) శతకంతో కదంతొక్కగా.. సారథి గిల్ ద్విశతకంతో విరుచుకుపడ్డాడు. విండీస్ బౌలర్లకు వణుకుపుట్టిస్తూ బౌండరీలతో చెలరేగిన అతడితో రుతురాజ్ గైక్వాడ్(31 నాటౌట్) ఆఖరి దాకా నిలబడ్డాడు. కొండంత లక్ష్యాన్ని కరిగించి.. 8 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది.

వెస్టిండీస్‌తో మూడు వన్డేలసిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన టీమిండియా రెండో మ్యాచ్‌లో రికార్డు లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. టాపార్డర్‌లో ముగ్గురు సెంచరీలో భారత్‌కు 406 పరుగులతో సవాల్ విసిరిన విండీస్ బౌలర్ల వైఫల్యంతో కంగుతిన్నది. రికార్డు ఛేదనలో ఓపెనర్ రోహిత్ శర్మ(101) బ్యాట్ ఝులిపిస్తూ శతకంతో మెరవగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(223 నాటౌట్) శివతాండవం చేశాడనుకో. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపిన గిల్, హిట్‌మ్యాన్ తొలి వికెట్‌కు ఏకంగా 255 పరుగులతో గెలుపు పునాది వేశారు.

ఈ ఫార్మాట్లో 35వ శతకం తర్వాత రోహిత్ ఔటయ్యాక విరాట్ కోహ్లీ(29 నాటౌట్)తో ఇన్నింగ్స్ నిర్మించిన సారథి.. వన్డేల్లో రెండో డబుల్ సెంచరీ సాధించాడు. 117 బంతుల్లోనే రెండో ద్విశతకం సాధించిన అతడు.. ఇషాన్ కిషన్ పేరిట ఉన్న రికార్డును బద్ధలు కొట్టాడు. కోహ్లీ వెనుదిరిగినా ఆఖరి వరకూ క్రీజులో నిలిచిన గిల్ భారత్‌కు 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. వన్డే చరిత్రలో ఐదు సెంచరీలు నమోదైన



మ్యాచ్‌లో భారీ విజయంతో మరో గేమ్ ఉండగానే టీమిండియా సిరీస్‌ను ఒడిసిపట్టింది.

### టాపార్డర్ శతకోత్సవం

స్వదేశంలో వరసగా రెండో వన్డేలోనూ భారత బౌలర్లు తేలిపోయారు. గువాహటిలో వెస్టిండీస్ బ్యాటర్లను నిలువరించలేక భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భీకర ఫామ్ కొనసాగిస్తూ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్(101) వేగంతమైన సెంచరీతో దడ పుట్టించగా.. ఆపై కెప్టెన్ షాయ్ హోప్(104), అమిర్ జంగూ(114)లు సైతం ధనాధన్ ఆటతో సెంచరీలు సాధించారు.

క్రీజునంటుకున్న ఈ జోడీ వికెట్ తీసే టీమిండియా బౌలర్ కరువవ్వగా విండీస్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ఈ ముగ్గురి వీరకొట్టుడుతో విండీస్ స్కోర్ 38 ఓవర్లకే మూడొందలు దాటింది. ఆఖర్లో రోస్టన్ ఛేజ్(29 నాటౌట్) మెరుపులతో పర్యాటక జట్టు శుభ్‌మన్ గిల్ సేన ముందు 406 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిలిపింది.

## క్రికెట్‌కు ఐర్లాండ్ ఆల్‌రౌండర్ సిమి సింగ్ వీడ్కోలు..!



ఐర్లాండ్ ఆల్‌రౌండర్ సిమి సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. భారత్ నుంచి వలస వెళ్లి ఐరిష్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సిమి.. 39 ఏళ్ల వయసులో రిటైర్మెంట్ ప్రకటించాడు. రెండేళ్ల క్రితం తీవ్ర అనారగ్యంతో బాధపడిన అతడు.. ఈమధ్యే పూర్తిగా కోలుకున్నాడు. కానీ, కుర్రాళ్ల నుంచి పోటీ ఎక్కువవ్వడం, వయసు పైబడడంతో పునరాగమనం అసాధ్యమని తెలిసి మంగళవారం హఠాత్తుగా ఆటకు అల్విదా చెప్పేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి ఐర్లాండ్ ఆటగాడు సిమి సింగ్ రిటైరయ్యాడు. భారత్ నుంచి 19 ఏళ్ల వయసులో ఆ దేశం వెళ్లిన సిమి.. క్రికెటర్‌గా రాణించాడు. 2017లో అరంగేట్రం చేసిన సిమి.. వీడ్కోలు మ్యాచ్ లేకుండానే తొమ్మిదేళ్ల కెరీర్‌ను ముగించాడు. నాలుగేళ్ల క్రితం టీ20 వరల్డ్‌కప్ ఆడిన ఆ ఆల్‌రౌండర్ 2021లో ఐసీసీ పురుషుల వన్డే జట్టులో చోటు సంపాదించాడు. 29 ఏళ్లకు డెబ్యూ క్యాప్ అందుకొని న్యూజిలాండ్‌పై తొలి మ్యాచ్ ఆడిన సిమి.. ఐర్లాండ్ తరఫున 88 మ్యాచ్(35 వన్డేలు, 53 టీ20లు)లు ఆడాడు. బంతితో రాణించి 83 వికెట్లు తీసిన అతడు 2021లో దక్షిణాఫ్రికా అజేయ శతకం సాధించాడు. ఆ మ్యాచ్‌లో సఫారీలపై ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వన్డే సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా సిమి చరిత్ర సృష్టించాడు. క్రికెట్ కెరీర్ కొనసాగుతున్న సమయంలోనే సిమి సింగ్ అనారోగ్యానికి గురయ్యాడు. 2024లో అతడు కాలేయ మార్పిడి చేయించుకున్నాడు. ఇటీవలే పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం అతడికి 39 ఏళ్లు. దాంతో.. ఇక పునరాగమనం కష్టమే అనుకున్న సిమి వీడ్కోలు ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ ఆడాలనే కోరికతో నేను 19 ఏళ్ల పిల్లాడిగా ఐర్లాండ్‌కు వచ్చా. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుటే నా ప్రయాణం ఎంతో గొప్పగా అనిపిస్తోంది. నాకు మద్దతిచ్చినందుకు, నాపై నమ్మకం ఉంచినందుకు ఐర్లాండ్ క్రికెట్‌కు ధన్యవాదాలు. నా కుటుంబం ప్రేమ, మద్దతు లేకపోయి ఉంటే ఇదంతా సాధ్యమయ్యేది కాదు అని సిమి పేర్కొన్నాడు.

# ఫైనల్లోకి భారత మహిళల హాకీ జట్టు

ఆసియా క్రీడల్లో జయభేరి మోగిస్తున్న భారత మహిళల హాకీ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. లీగ్ దశ నుంచి దుమ్మురేపిన టీమిండియా సెమీఫైనల్లో దక్షిణ కొరియాను చిత్తు చేసి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. తద్వారా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ పసిడి పోరుకు సిద్ధమైంది భారత్. కీలకమైన ఈ మ్యాచ్‌లో ఇషికా ఔదరీ, కెప్టెన్ సలీమా టెటె చెరో గోల్‌తో రాణించారు. పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత మహిళల హాకీ జట్టు స్వర్ణానికి అడుగు దూరంలో నిలిచింది. తొలి రౌండ్ నుంచి అదరగొట్టిన టీమిండియా బుధవారం సెమీఫైనల్లో దక్షిణా కొరియాను నిలువరించింది. పటిష్టమైన కొరియాపై 2-0తో





గెలుపొందిన భారత్.. 44 ఏళ్ల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఫైనల్లో అడుగుపెట్టింది. చివరగా 1982లో ఢిల్లీ వేదికగా జరిగిన క్రీడల్లో పసిడి పతకం సాధించింది మహిళల జట్టు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు సలీమా టెటె సారథ్యంలోని భారత బృందం సంచలన ఆటతో ప్రత్యర్థులను మట్టికరిపించింది. బుధవారం దక్షిణ కొరియాపై ఇషికా చౌదరీ 44వ నిమిషంలో.. కెప్టెన్ సలీమ 48వ నిమిషంలో గోల్ చేయగా.. ఉమెన్ ఇన్ సాఫ్రాన్ దర్జాగా ఫైనల్ చేరింది. స్వర్ణం కోసం డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను టీమిండయా ఢీకొట్టనుంది.

## టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా?



టీమిండియా మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా భారత క్రికెట్ జట్టు తదుపరి చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అజిత్ అగార్కర్ ఈ పదవి నుంచి వైదొలగడంతో, ప్రస్తుతం సెలెక్షన్ కమిటీకి తాత్కాలిక హెడ్‌గా ఉన్న 39 ఏళ్ల ఓజానే పూర్తిస్థాయి చీఫ్ సెలెక్టర్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం గువాహటిలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో నలుగురు సెలెక్టర్ల కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. వెస్టిండీస్‌తో రెండో వన్డేకు ఒకరోజు ముందు బర్సపరా స్టేడియంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో ప్రజ్ఞాన్ ఓజాతో పాటు శివ సుందర్ దాస్, అజయ్ రాత్రా, ఆర్‌పీ సింగ్ పాల్గొన్నారు. అయితే, మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఇందులో పాలుపంచుకోలేదు. సాధారణంగా ఒక ద్వైపాక్షిక సిరీస్ సమయంలో సెలెక్షన్ కమిటీ మొత్తం ఇలా సమావేశం కావడం అరుదు కావడంతో, ఓజా నియామకం దాదాపు ఖరారైనట్లేనని తెలుస్తోంది. త్వరలో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ పర్యటనకు భారత జట్లను ఎంపిక చేసే విషయంపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. అక్టోబర్ 22 నుంచి నవంబర్ 27 వరకు జరగనున్న ఈ సుదీర్ఘ పర్యటనలో భారత్ ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. దీంతో పాటు, అక్టోబర్ 24 నుంచి న్యూజిలాండ్‌లో మూడు టెస్టులు ఆడనున్న భారత్ 'ఎ' జట్టును కూడా ఎంపిక చేయాల్సి ఉంది. భారత జట్టు వరుస సిరీస్‌లతో తీరిక లేకుండా ఉండటంతో ఆటగాళ్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కొత్త సెలెక్షన్ కమిటీకి పెద్ద సవాలుగా మారనుంది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు కూర్పును సిద్ధం చేసేందుకు కూడా ఈ పర్యటన కీలకం కానుంది. సీనియర్ జట్టు అవసరాలతో పాటు, భారత్ 'ఎ' కార్యక్రమాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ఓజా నేతృత్వంలోని కమిటీ ముందున్న ప్రధాన కర్తవ్యం.

## కుల్దీప్ యాదవ్ 'డబుల్ సెంచరీ'



టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న తొలి భారత స్పిన్నర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో షై హోప్, కీమో పాల్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు. 123 వన్డేల్లో 26.70 సగటుతో కుల్దీప్ యాదవ్ 200 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు సార్లు ఐదు వికెట్ల ఘనత ఉండగా.. 10 సార్లు నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. కుల్దీప్ యాదవ్ అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 6/25గా ఉన్నాయి. మహమ్మద్ షమీ 104 వన్డేల్లో 200 వికెట్ల మైలురాయి అందుకొని అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి తొలి భారత బౌలర్‌గా కొనసాగుతున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండో స్థానంలో ఉండగా.. అజిత్ అగార్కర్ 133 వన్డేల్లో, జహీర్ ఖాన్ 144 వన్డేల్లో 200 వికెట్ల మార్క్‌ను చేరుకున్నారు. భారత క్రికెట్‌లో ఇప్పటి వరకు 9 మంది బౌలర్లు 200 వికెట్ల మైలురాయి అందుకోగా.. అనిల్ కుంబ్లే 334 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. జవగళ్ శ్రీనాథ్ (315 వికెట్లు), అజిత్ అగార్కర్(288 వికెట్లు), జహీర్ ఖాన్(269 వికెట్లు, హర్భజన్ సింగ్(265 వికెట్లు), కపిల్ దేవ్(253 వికెట్లు), జడేజా(232 వికెట్లు), షమీ(206 వికెట్లు) కుల్దీప్ యాదవ్ కంటే ముందున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609